నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 3-5-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి:32 సంచిక:205 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

భారత దేశము నందున
తీరుగ"లద్దాకు"నొక్క దివ్యోన్నతమౌ
పారిశ్రామిక సంస్థల
మేరువుగా చేతునని అమిత్ షా తెలిపెన్ !!

(కేంద్ర హోంమంత్రి అమిత్ షా లద్దాక్ లో పర్యటించి లద్దాకు ను పెద్ద పారిశ్రామిక కారిడార్ గా తీర్చిదిద్దుతానని వివరించారు.)

-రాధశ్రీ
సెల్:9494481210

మరక

కమర్షియల్ గ్యాస్ ధర
కేంద్రమెంతో పెంచింది
నమ్మించి ఓటు వేస్తే
నట్టేటిలో ముంచింది.

ప్రజలే ఇక భరించాలి
పరోక్షంగా అన్నీ నేడు
పెట్రో డీజిల్ రేట్లు కూడా
పెంచి రాకుతారు చూడు.

-వేల్పుల నారాయణ
9440433475



ఛత్తీస్‌గఢ్‌లో ఘోరం..

ఐఈడీ పేలి ముగ్గురు జవాన్లు మృతి..

ఛత్తీస్‌గఢ్, మే 2: కాంకేర్ జిల్లాలో ఘోర ప్రమాదం సంభవించింది. ఐఈడీ పేలుడు ధాటికి ముగ్గురు జవాన్లు మృతిచెందగా.. మరొకరికి తీవ్రగాయాలు అయ్యాయి. మావోయిస్టులు అమర్చిన మందుపా తర తొలగిస్తుండగా ప్రమాద వశాత్తూ పేలింది. నారాయణ్‌పూర్ జిల్లాకు ఆనుకుని ఉన్న ఛోటేబేతియా పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేనుకుంది. ఛత్తీస్‌గఢ్‌ని మార్చి 31న సాయుధ మావోయిస్టులు లేని రాష్ట్రంగా ప్రకటించారు.

అయితే, గతంలో మావోయిస్టులు అమరి ్చన ఐఈడీలను గుర్తించి నిర్వీర్యం చేసేందుకు డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) బృందం మైన్ల తొలగింపు ఆపరేషన్ చేస్తోంది. ఈరోజు (శనివారం) మైన్ల తొలగి ంపు చేస్తుండగా ప్రమాదవశాత్తూ ఐఈడీ పేలింది.

దీంతో నలుగురు డీఆర్జీ జవాన్లు తీవ్రంగా గాయ పడగా.. వారిలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని బస్తర్ ఐజీ పి.సుందర్ రాజ్ తెలిపారు. మరొకరికి తీవ్రగాయాలు అయ్యాయని, చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. సాయుధ మావోలు లేని రాష్ట్రంగా ప్రకటించిన తర్వాత ఇది తొలి పేలుడు ఘటన అని ఐజీ సుందర్ రాజ్ పేర్కొన్నారు.

బతుకమ్మ కుంట వివాదంపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..

హైదరాబాద్, మే 2: బతుకమ్మ కుంట చెరువు భూమి తనదే అని, అక్కడ తాను వ్యవసాయం కూడా చేసినట్లు హైకోర్టును ఎడ్ల సుధాకర్ ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ అంశం ఇటీవల పెద్దఎత్తున చర్చకు తెరలేపింది. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా స్పందించారు. బతుకమ్మ కుంటను హైడ్రా అభివృద్ధి చేయడంపై ఎడ్ల సుధాకర్ పిటిషన్ వేశారని తెలిపారు. 1986 నాటి అన్ రిజిస్టర్డ్ సేల్ అగ్రిమెంట్ మాత్రమే ఆయన వద్ద ఉందని.. రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఉంటేనే రూల్ ప్రకారం చెల్లుబాటు అవుతుందని రంగనాథ్ అన్నారు.

బతుకమ్మ కుంట అభివృద్ధిపై డివిజన్ బెంచ్‌కు సుధాకర్ వెళ్లారని.. కంటెంప్ట్ ఆర్డర్‌లో కోర్టు తమను తప్పుపట్టిందని హైడ్రా కమిషనర్ చెప్పారు. డివిజన్ బెంచ్ ఆదేశాల ప్రకారం అక్కడ బోర్డులు, ఇతర నిర్మాణాలు తొలగించామని వెల్లడించారు. హైకోర్టు ఆదేశాలను తాము పాటిస్తామని స్పష్టం చేశారు. సుధాకర్ అసలు అక్కడ చెరువే లేదని అంటున్నారని.. కానీ 1990 నాటి నాసా శాటిలైట్ ఫొటోల్లో బతుకమ్మ కుంట కనిపిస్తోందన్నారు. 1970లో భారతీయ సర్వే ఆఫ్ ఇండియా నీటి సర్వేల్లోనూ పూర్వం నుంచే చెరువు ఉన్నట్లు తేలిందన్నారు. ఎర్రకుంట పేరుతో 1975 పహనీలలో 563/-1తో బతుకమ్మ కుంట ఉందన్నారు.

సుధాకర్ భూమిని చెరువుగా మార్చామనేది నిజం కాదని.. తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలను కోర్టుకు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు నార్సింగ్‌లోని ముష్కిమ్ చెరువు ఆక్రమణ కూల్చివేతలపై ముందుగానే సమాచారం ఇచ్చామని హైడ్రా కమిషనర్ తెలిపారు. సున్నం చెరువు బాధితులతో సమావేశం ఏర్పాటు చేశామని.. నీఎం ఆదేశాలతో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కూడా ఇస్తున్నట్లు వెల్లడించారు. ఐలాపూర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణలపైనా డ్రైవ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇప్పటివరకూ హైడ్రా 2,093 ఎకరాల భూమిని రికవరీ చేసిందన్నారు.

ఇప్పుడున్న మార్కెట్ ధర ప్రకారం ఆ భూముల విలువ రూ.80 వేల కోట్ల వరకు ఉంటుందని రంగనాథ్ తెలిపారు. హైడ్రా పరిధిలో 90 ఎఫ్ ఐఆర్‌లు ఇప్పటివరకు నమోదయ్యాయని వెల్లడించారు. ఫాతిమా కాలేజ్ విషయంలో హైకోర్టు ఆదేశాలతో ఎఫ్‌టీఎల్ డిమార్కింగ్ చేయాలని రంగనాథ్ చెప్పుకొచ్చారు.

కిందస్థాయి సిబ్బందితో ఫ్రెండ్లీగా ఉండండి..

-ఆర్టీసీ అధికారులతో పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, మే 2:ఆర్టీసీ ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు. నిన్న(శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలకు జరిగిన సమావేశంలో కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై నేడు శనివారం అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కిందిస్థాయి సిబ్బంది, ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా ఉండాలని సూచించారు.సిబ్బందిని వేధింపులకు గురిచేయకుండా ప్రేమతో, సానుకూల దృక్పథంతో పనులు చేయించాలని డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు.

ఆర్టీసీ అధికారులు కింది స్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పట్ల దురుసుగా కాకుండా ఫ్రెండ్లీగా స్నేహపూర్వకంగా పనులు చేయించుకోవాలని మంత్రి అన్నారు. డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది.. ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. మే 17 లోగా డిపోలు, బస్ స్టేషన్లలో కార్మికులకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశించారు. టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం, ప్లాంటేషన్, పరిశుభ్రత పాటించాలన్నారు. 2023 డిసెంబర్ 9 నుంచి ఆర్టీసీలో మహాలక్ష్మి పథకాన్ని కార్మికులు డిమాండ్ చేసిన సమస్యలను పరిష్కారం చేస్తున్నామని.. భవిష్యత్తులో మంచి ఫలితాలను సాధించే దిశగా ముందుకు వెళ్దామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. జూమ్ సమావేశంలోఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు, ఆర్ఎంలు, వివిధ విభాగాల హెచ్ఓడీలు, డీఎంలు పాల్గొన్నారు.

కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం.. వచ్చాం: కవిత

హైదరాబాద్, మే 2: తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం.. వచ్చామని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని అడ్డంకులను అధిగమించి తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20 ఏళ్లుగా కొనసాగుతున్న తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ అలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని, సర్వోదయ తెలంగాణ లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు.

పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్య అంశాలను తీసుకున్నట్లు కవిత తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షంగా ఉన్నా, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చినా ప్రధాన ఫోకస్‌గా ఉంటాయని చెప్పారు. ప్రజల ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యం కోసమే ఖర్చవుతోందని.. దీని వల్ల సేవింగ్స్ సాధ్యం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉచిత విద్య ఇస్తున్నా 75 శాతం మంది ప్రైవేటు సంస్థల్లో చదువుతున్నారని, వారందరికీ కూడా ఉచిత విద్య అందించేందుకు అన్ని లెక్కలు వేసినట్లు తెలిపారు. వైద్యం విషయంలో క్యాన్సర్ వంటి వ్యాధులతో చికిత్సకు డబ్బుల్లేక చనిపోతున్న పరిస్థితి ఉందని కవిత అన్నారు. తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని లక్షలు ఖర్చైనా ప్రజల వైద్యం కోసం తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వెనుకడుగు వేయదని హామీ ఇచ్చారు.

రైతన్నలకు ఆత్మగౌరవం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కవిత అన్నారు. ప్రస్తుతం కల్లాల దగ్గరే వడ్లు పడి ఉండటం, కొనుగోలు కేంద్రాలు తెరవాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. రైస్ ఎగుమతి చేసే అవకాశాలున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఓ రైతు మక్కల కొనుగోలు కేంద్రంలోనే మరణించిన సంఘటనను ప్రస్తావించిన కవిత.. రైతు ప్రాణానికి విలువ లేకపోవడం బాధాకరమన్నారు. రైతన్నలకు మేలు చేసే విషయంలో తాము చాలా నీరియన్‌గా పనిచేస్తున్నామన్నారు.

రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్‌గా మారిందని.. యువత అవసరాలను ప్రభుత్వం అర్థం చేనుకోవడం లేదని కవిత విమర్శించారు. 18-25 ఏళ్ల జెన్ జీ యువతను నమ్ముతున్నట్లు చెప్పారు. మంచి ఆలోచనలతో వచ్చే 25-45 ఏళ్ల వారికి రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. యువత ఉద్యోగాలు వెతకకుండా ఉద్యోగాలు ఇచ్చేలా తయారవ్వాలని.. గూగుల్, వాట్సాప్ లాంటి నంస్థలు తెలంగాణ నుంచి రావాలని ఆకాంక్షించారు.

సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి వారి నమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. 65 ఏళ్లు దాటి రిటైర్డ్ అయిన ఐఏఎన్, ఐపీఎన్‌లకు కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. అగ్రవర్ణాల్లోని పేదలు, దివ్యాంగులు, మాజీ మావోయిస్టులు, మాజీ సైనికులు, అందరికీ ఇళ్లు కట్టించడం సామాజిక న్యాయమేనని కవిత వివరించారు. అమ్మలా పాలన చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, తమ పాలన అలాంటిదే అని కవిత పేర్కొన్నారు.

ఐపీఎల్ వేళ యువత ఏ తప్పు చేయవద్దు: డీసీపీ అరవింద్ బాబు..

హైదరాబాద్, మే 2:ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్స్‌తో మోసాలకు పాల్పడే కేటుగాళ్లపై ఉక్కుపాదం మోపుతున్నట్లు హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు తెలిపారు. సైబర్ పెట్రోలింగ్ పేరుతో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌లో తప్పుడు ప్రచారాలపై నిఘా పెట్టినట్లు వెల్లడించారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్స్‌లో పెట్టుబడి పెట్టాలంటూ నకిలీ వెబ్ సైట్లు క్రియేట్ చేసి కేటుగాళ్లు ప్రచారం చేస్తున్నారని డీసీపీ పేర్కొన్నారు. ఐపీఎల్ సీజన్ నడుస్తున్నందున ఇలాంటి ప్రచారాలు జోరందుకున్నాయని తెలిపారు. అమాయకులను టార్గెట్ చేసి నిండా ముంచుతున్నారని చెప్పుకొచ్చారు.

అలాంటి నేరగాళ్ల ఆట కట్టించేందుకే సైబర్ పెట్రోలింగ్ కార్యక్రమం చేపట్టినట్లు డీసీపీ అరవింద్ బాబు వెల్లడించారు. తప్పుడు ప్రచారం చేసే 427 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను ఇప్పటివరకూ గుర్తించినట్లు డీసీపీ తెలిపారు. 1,903 పెయిడ్ ప్రమోషన్ అడ్వర్టైజ్మెంట్లను గుర్తించి తొలగించినట్లు అరవింద్ బాబు చెప్పుకొచ్చారు. వీటిని ఎక్కడి నుంచి, ఎవరు ఆపరేట్ చేస్తున్నారనే దానిపై పూర్తి దర్యాప్తు జరుగుతోందని వెల్లడించారు. యూజర్ డీటెయిల్స్ వచ్చిన తర్వాత ఎంత మంది ఆపరేట్ చేస్తున్నారనే దానిపై స్పష్టత వస్తుందని చెప్పారు. దీని వెనుక ఉన్న నెట్‌వర్క్‌పై కూపీ లాగుతున్నట్లు పేర్కొన్నారు. మోసపోయిన బాధితులు ఇప్పటివరకూ ఎవరూ ఫిర్యాదు చేయలేదని డీసీపీ చెప్పుకొచ్చారు. నిందితులని గుర్తించే పనిలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు.గేమింగ్ యాప్స్‌లో పెట్టుబడి పెడితే మొదట్లో లాభాలు వస్తాయని, ఆ తర్వాత నష్టాలు వస్తాయని డీసీపీ తెలిపారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ విధానం ద్వారా నిందితులు ఈ విధమైన మోసాలకు పాల్పడుతున్నారని వెల్లడించారు. ఐపీఎల్ సీజన్ వేళ పెట్టుబడి పెట్టాలంటూ సోషల్ మీడియాలో నేరగాళ్లు ప్రకటనలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకూ వీటిపై ఆరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామన్నారు. తెలంగాణలో ఆన్‌లైన్ బెట్టింగ్‌పై పూర్తి నిషేధం ఉందని.. కేటుగాళ్ల మాయలో పడొద్దని యువతకు డీసీపీ అరవింద్ బాబు విజ్ఞప్తి చేశారు.

నేను ఇరాన్‌పై యుద్ధం చేయకుంటే పశ్చిమాసియా, యూరప్ ముక్కలయ్యేవి : డొనాల్డ్ ట్రంప్

న్యూఢిల్లీ, మే 2:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై యుద్ధాన్ని మరోసారి సమర్థించుకున్నారు. బీ2 బాంబర్ల తో ఇరాన్‌పై దాడి చేసి.. ఆ దేశం అ ణ్వాయుధాలను తయా రుచేయకుండా అడ్డుకున్నామని చెప్పారు. ఒకవేళ తాను అలా చేయకపోయి ఉంటే పశ్చిమాసియా , ఐరోపా దేశాలు ముక్కలైపోయేవని అన్నారు. ఫ్లోరిడా లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఇరాన్ అనే అందమైన దేశంలోకి వెళ్లి వారి వద్ద అణ్వాయుధాలు లేదని మనం నిర్ధారించుకోవాలని ట్రంప్ చెప్పారు. బీ2 బాంబర్లతో వారిని అడ్డుకున్నామని, ఒకవేళ తాము అలా చేయకపోయిఉంటే.. వారి వద్ద అణ్వాయుధం ఉండేదని, ఇజ్రాయెల్, పశ్చిమాసియాతో సహా ఐరోపా దేశాలు ముక్కలుగా పేలిపోయి ఉండేవని అన్నారు. ఇరాన్ నాయకత్వం బలహీనపడిందని, ఆ దేశ సైనిక సామర్థ్యం గణనీయంగా క్షీణించిందని తెలిపారు. తమ సైనిక చర్యతో ఇరాన్ నాశనమైందని, వారి వైమానిక, నౌకాదళాలు పూర్తిగా తుడిచిపెట్టు కుపోయాయని చెప్పారు.

శాంతిచర్చలు తాను ఆశించినవిధంగా జరగకపోవడంపై ట్రంప్ అసహనం వ్యక్తంచేశారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా నెలకొన్న ఇంధన సంక్షోభంపై మాట్లాడారు. పెట్రోల్ ధరలు ఎక్కువగా ఉన్నాయని, యుద్ధం ముగిసిన వెంటనే పెట్రోల్ ధరలు తగ్గుతాయని అన్నారు. ఇరాన్ తమతో ఒప్పందం చేసుకోవాల నుకుంటుందని కానీ, వారి ప్రతిపాదన సంతృప్తిగా లేదని చెప్పారు. ఇరాన్‌లో నాయకత్వం విచ్ఛిన్నం అయ్యిందని, అక్కడ నాలుగైదు గ్రూపులు ఉన్నాయని, ఒప్పందం విషయంలో వారి మధ్య గందరగోళం నెలకొన్నదని చెప్పారు.

మా నౌకా దళాలు సముద్రపు దొంగల్లా పనిచేస్తాయ్..

హర్మూజ్‌లో దిగ్బంధనంపై డొనాల్డ్ ట్రంప్

న్యూఢిల్లీ, మే 2: హర్మూజ్ జలసంధి లో ఇరాన్ ఓడరేవుల పై అమెరికా దిగ్బంధనం కొనసాగుతోంది. ఇటీవల ఆ దేశానికి చెందిన నౌకల ను యూఎస్ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

ఇరాన్‌పై దిగ్బంధనాన్ని అమలు చేయడంలో యూఎస్ నౌకాదళాలు సముద్రపు దొంగల్లా పనిచేస్తాయని అన్నారు. ఇరాన్ పై కొనసాగుతున్న దిగ్బంధనం అమెరికాకు మంచి వ్యాపారమని ట్రంప్ అన్నారు. తాము నౌకలను సీజ్ చేశామని, సరకు, చమురును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఇది అత్యంత లాభదాయకమైన వ్యాపారమని, తాము పైరేట్స్ లాంటి వాళ్లమని వ్యాఖ్యానించారు. తాము ఇరాన్‌తో ఆటలు ఆడటం లేదని, ఈ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నామని అన్నారు.

వైభవంగా సెయింట్ మార్టినస్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

ప్రవాసాంధ్రుల ఆధ్వర్యంలో కరేబీయన్ దీవుల్లో నిర్వహిస్తున్న సెయింట్ మార్టినస్ యూనివర్సిట 2026 గ్రాడ్యుయేషన్ వేడుక ఘనంగా జరిగింది.

ప్రవాసాంధ్రుల ఆధ్వర్యంలో కరేబీయన్ దీవుల్లో నిర్వహిస్తున్న సెయింట్ మార్టినస్ యూనివర్సిట 2026 గ్రాడ్యుయేషన్ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం మూడు ముఖ్యమైన మైలురాళ్లను చేరుకున్నట్టు నిర్వాహకులు ప్రకటించారు. 92 శాతం రెసిడెన్సీ మ్యాచ్ రేటు సాధించినట్లు వెల్లడించారు. Prime Healthcare Servicesతో కొత్త భాగస్వామ్యం, వైద్య విద్యలో కృత్రిమ మేధస్సు వినియోగించనున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రకటనలు వెలువరించారు.

బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్మన్ డా. హరనాథ్ పొలిచెర్ల మాట్లాడుతూ ఎస్ఎమ్‌యూ, ప్రైమ్ హెల్త్‌కేర్ సర్వీసెస్ మధ్య భాగస్వామ్యం ద్వారా అమెరికా ఆసుపత్రుల్లో క్లినికల్ ట్రైనింగ్ అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. వైద్య రంగ భవిష్యత్తును ఏఐ ముందుకు నడిపి స్తోందని విద్యార్థులు తదుపరి తరానికి సిద్ధంగా ఉండేందుకు SMU పాఠ్య ప్రణాళికలో SMU చేర్చుతున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ అధ్యక్షుడు డా. మురళి గింజుపల్లి మాట్లాడుతూ 2026లో నాటిజ 92 శాతం రెసిడెన్సీ మ్యాచ్ రేటు సాధించడం గొప్ప విజయమని చెప్పారు. డా. శ్రీరామ్ పూరేటి ఆధ్వర్యంలో స్వాగత కార్యక్రమం నిర్వహిం చారు. డా. సంజీవ్ కౌల్, చాన్సలర్ డా. సురేయ్యా సవాసన్, వైస్ చాన్సలర్ డా. డన్నా సోరియా, డీన్ ఆఫ్ క్లినికల్ సైన్సెస్ డా. బ్రాండన్ క్రోట్ తమ సందేశాలను అందించారు. డా. రాఘు వేంద్ర చౌదరి వేములపల్లి విద్యా ర్థుల చేత ప్రమాణం చేయిం చారు.బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఛైర్మన్ తాళ్లూరి జయశేఖర్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. బోర్డ్ సభ్యులు నిరంజన్ శృంగవరపు, సురేష్ పుట్టగుంట, కృష్ణ కుర్రా, ప్రకాశ్ గేరా, నవీన్ ఆలే, రాధిక కత్తర గడ్డ, ప్రముఖ కన్సల్టెంట్ డా. కమేంద్ర దేవిదాస్ దహత్, అలుమ్ని డా. గోపీ ములకా, డా. మోహిత్ శర్మ, డా. నౌషాద్ మన్సూరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.1.50 కోట్ల పరిహారం

నల్లగొండ, మే 02 : నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు శివార్లలోని నోష్ ఫార్మా ల్యాబ్‌లో శుక్రవారం రియాక్టర్ పేలిపోవడంతో ఒక కార్మికుడు బొడ్డు బాలకృష్ణ (30) మృతి చెందగా, మరో ఎనిమిది మంది గాయపడ్డ విషయం తెలిసిందే. మృతుడు బొడ్డు బాలకృష్ణ కుటుంబానికి కంపెనీ యాజమాన్యం రూ.1.50 కోట్లు నష్ట పరిహారం చెల్లించనున్నట్లు ప్రకటించింది. గాయపడ్డ వారిలో నలుగురు స్వల్ప గాయాలతో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. మిగిలిన ముగ్గురు కార్మికులు ప్రస్తుతం అపోలో డీఆర్‌డీఎల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో స్థానికంగా ఆందోళన వాతావరణం నెలకొంది. ఫ్యాక్టరీ భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారులు ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నోష్ ఫార్మాలో నెల రోజుల వ్యవధిలో ఈ యూనిట్‌లో ఇది రెండవ ప్రమాదం. మార్చి 9న జరిగిన ఇలాంటి పేలుడులో ఇద్దరు కార్మికులు గాయపడడంతో భద్రతా నిబంధనల పాటింపుపై ఆందోళనలు తలెత్తుతున్నాయి. తాజాగా కంపెనీ మూడో బ్లాక్‌లో రియాక్టర్‌లోకి ముడి పదార్థాలను నింపుతుండగా ఈ పేలుడు సంభవించిందని పోలీసులు తెలిపారు.

మానవ హక్కులు, అభివృద్ధి, భద్రతలను పరిరక్షించడానికి పత్రికా స్వేచ్ఛను ప్రోత్సహించడం !

(03 మే "ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం" సందర్భంగా)

1993 నుంచి ప్రతి ఏట 03 మే రోజున ఐరాస అనుబంధ సంస్థ యునెస్కో "ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం (వరల్డ్ పిరెస్ ఫ్రీడం డే)" నిర్వహిస్తున్నది. 1991లో పత్రికా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, బహువచన పత్రికారంగం కోసం "విండ్‌హోక్ డిక్లరేషన్" చేసిన సందర్భానికి గుర్తుగా 03 మే రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పత్రికారంగ సంక్లిష్ట సమస్యలు, జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకురావడం, పత్రికారంగానికి చెందిన పాలసీలు తీసుకురావడం, మీడియా వ్యక్తులు, పౌర సమాజ పాత్రలను చర్చించడానికి ఈ వేదికలను వినియోగించడం జరుగుతోంది. కృత్రిమ మేధ కొత్త పుంతలు తొక్కడంతో పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు కూడా ప్రభావితం కావడం చూస్తున్నాం. ఇదే వేదికగా విధి నిర్వహణలో అమరత్వం పొందిన జర్నలిస్టుల సేవలను గుర్తు చేసుకోవడం, పత్రికా స్వేచ్ఛ కాపాడటంలో ప్రభుత్వాల పాత్రను గుర్తు చేయడం కూడా జరుగుతుంది.

2026 ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ ఇతివృత్తం:

ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం-2026 ఇతివృత్తంగా "శాంతియుత భవిష్యత్తును తీర్చిదిద్దడం: మానవ హక్కులు, అభివృద్ధి, భద్రతలను పరిరక్షించడానికి పత్రికా స్వేచ్ఛను ప్రోత్సహించడం" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పించడం జరుగుతున్నది. నవ్య సాంకేతిక విప్లవ తుఫానులో జర్నలిస్టుల విధులు కూడా పునర్నిర్వచించబడడం, అన్వేషణాత్మక రిపోర్టింగ్‌లో కొత్త దారులు తెరుచుకోవడం, సమాచారం సులభంగా అందుబాటులోకి రావడం, నిజనిర్ధారణకు నవ్య మార్గాలు ఏర్పడడం, బహు భాషల సమాచారం అందుబాటులోకి రావడం, కార్యదక్షత పెరగడం, డాటా విశ్లేషణ తేలిక కావడం లాంటి ప్రధాన ప్రయోజనాలే కాకుండా ఏఐతో తప్పుడు సమాచారాలు, సమాచారం అందకపోవడం, డీప్ ఫేక్ టెక్నాలజీ తిప్పలు, పక్షపాత సమాచారం, జర్నలిస్టులపై నిఘా పెరగడం, పని సమానమైన వేతనాలు అందకపోవడం, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా స్వార్థపర రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళ్లడం, పత్రికా రంగ విలువలు పలుచబడడం, యెల్లో జర్నలిజం పురుడు పోసుకోవడం, జర్నలిస్టులపై హత్యాప్రయత్నాలు జరగడం, విలేకరుల కలం నోళ్లు నొక్కడం, జర్నలిజంలో రాజకీయాలు ప్రవేశించడం లాంటి అవలక్షణాలు కూడా పుట్టుకొస్తున్నాయి.

పత్రికా స్వేచ్ఛకు దోహదపడే అంశాలు:

ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం వేదికగా మీడియా స్వేచ్ఛకు సంబంధించిన మౌళిక సూత్రాలపై దృష్టి సారించడం, నిష్పక్షపాతంగా రిపోర్టింగ్ చేయడానికి తగు స్వేచ్ఛను కల్పించడం, రాజకీయ ప్రమేయాలను తగ్గించడం, నిజాయితీ కలిగిన జర్నలిస్టులపై జరిగే దాడులను ఖండిస్తూ అక్రమార్కుల భరతం పట్టడం, పారదర్శకత పాటించడం, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం, ప్రపంచ స్థాయి ఐక్యత సాధించడం, వివిధ మీడియా గ్రూపులను ఏకం చేయడం, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించే అంతర్జాతీయ వేదికలను ఏర్పాటు చేయడం, ప్రజల్లో అవగాహన కల్పించడం లాంటి అంశాలను చర్చించడం సముచితంగా ఉంటుంది.

పత్రికా స్వేచ్ఛను ప్రభావితం చేయడంలో రాజకీయ, చట్టపరమైన, ఆర్థిక, సామాజిక అంశాలు ఉపయోగపడతాయి.

పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు పడితే అన్యాయం రాజ్యమేలుతుంది, పేదరికం వెక్కిరిస్తుంది. సమన్యాయం, అభివృద్ధి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ లాంటివి సాధించడానికి పత్రికా స్వేచ్ఛ ఎంతగానో దోహదపడుతున్నదని తెలుసుకోవలసిన సమయం ఆసన్నమైంది. నేటి పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, మీడియా మిత్రుల భద్రత లాంటివి రేపటి సమసమాజ స్థాపనకు ఊతం ఇస్తుందని నమ్ముతూ మన బంగారు భవిష్యత్తుకు ఉపకరించే జర్నలిస్టుల సంపూర్ణ స్వేచ్ఛను బహుమతిగా అందిద్దాం.

-మధుపాళీ
9949700037

అత్యధిక యోగాభ్యాసకులతో భుజంగాసనం ద్వారా 'ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో నమోదుకు చారిత్రక ప్రయత్నం

న్యూఢిల్లీ, మే 2:కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిధిలోని మొరార్జీ దేశాయ్ జాతీయ యోగా సంస్థ (ఎండీఎన్ఐవై) 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి (ఐడీవై-2026) సిద్ధమవుతోంది. ఈ మేరకు తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలోగల కన్హా శాంతి వనంలో 2026 మే 2 నుంచి 50 రోజులపాటు 'యోగా మహోత్సవ్-2026'కు శ్రీకారం చుడుతుంది. హైదరాబాద్ సమీపంలోని ప్రపంచ ప్రసిద్ధ 'హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ సెంటర్'కు నెలవైన కన్హా శాంతి వనంలోని ప్రశాంత ప్రాంగణం మహా క్రతువుకు ఆతిథ్యం ఇస్తుంది.

ఈ కార్యక్రమం రేపు ఉదయం 6:00 గంటల నుంచి ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక యోగా విధివిధానాలు (సీవైపీ) అనుసరించే ఔత్సాహిక యోగాభ్యాసకులు ఈ మహా యజ్ఞంలో భారీగా పాల్గొంటారని అంచనా.

ఔత్సాహికులందరూ సామూహికంగా భుజంగాసన భంగిమను ప్రదర్శించడం ఈ కార్యక్రమ ప్రధాన ఆకర్షణ. 'ఐడీవై'నాడు ఈ ప్రదర్శన ద్వారా ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించే చారిత్రక ప్రయత్నంలో భాగంగా వీరంతా 2వ తేదీనుంచి ఏకకాలంలో సమన్వయంతో సాధన చేస్తారు.

గౌరవనీయులైన కేంద్ర బొగ్గు-గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి, కేంద్ర ఆయుష్ శాఖ (స్వతంత్ర బాధ్యతగల), ఆరోగ్య -కుటుంబ సంక్షేమ శాఖల సహాయ మంత్రి శ్రీ ప్రతాపరావు జాదవ్ సహా హార్ట్‌ఫుల్‌నెస్ అధ్యక్షులు కమలేష్ డి.పటేల్ (దాజీ) ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

ఈ సందర్భంగా శ్రీ ప్రతాప రావు జాదవ్ యోగా మహోత్సవం గురించి వివరిస్తూ- "రాబోయే 50 రోజుల ఈ ప్రస్థానాన్ని ఒక శక్తిమంతమైన సామూహిక సంకల్పంగా మలచుకోవాలని ప్రతి ఒక్కరికీ నా వినతి. యోగాభ్యాసాన్ని ఒక్క రోజుకే పరిమితం చేయరాదు.. దైనందిన జీవనంలో అనుక్షణం మన ప్రతి శ్వాసలోనూ దాన్నొక భాగం చేసుకోవాలి. ఆరోగ్యకర కాయం, ప్రశాంత చిత్తం, శక్తియుత-సుసంపన్న భారత్‌ను సాకారం చేసే దిశగా మనమంతా సమష్టిగా ఉద్యమిద్దాం" అని పిలుపు నిచ్చారు.

ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వైద్య రాజేష్ కోటేచా, సంయుక్త కార్యదర్శి శ్రీమతి మోనాలిసా దాష్ సహా ఆ విభాగంలోని సీనియర్ అధికారులు, యోగా గురువులు సహా ఆయుష్ విధానాలను అనుసరించే ఆధునిక వైద్య నిపుణులు, దేశవ్యాప్తంగాగల యోగా భ్యాసకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

ప్రపంచవ్యాప్తంగా యోగా, భారతీయ ఆరోగ్య సంప్రదాయాలతో మానవాళి అనుబంధం పెనవేసుకోవడాన్ని ప్రతిబింబిస్తూ- వివిధ రాయబార కార్యాలయాలు, అంతర్జాతీయ సంస్థల ప్రముఖులు కూడా ఈ 50 రోజుల సన్నాహక కార్యక్రమంలో పాలుపంచుకుంటారు. వీరిలో హైదరాబాద్‌లోని కజకిస్తాన్ గణతంత్ర గౌరవ కాన్సుల్ నవాబ్ మిర్ నాసిర్ అలీ ఖాన్, లెసోతో రాజ్య గౌరవ కాన్సుల్ సూరత్ సింగ్ మల్హోత్రా, బల్గేరియా గౌరవ కాన్సుల్ కిరణ్ కుమార్, క్యూబా వాణిజ్య కమిషనర్ డాక్టర్ మూర్తి దేవరభట్ల, నమీబియా వాణిజ్య కమిషనర్ డాక్టర్ తస్నీమ్ షరీఫ్, హైదరాబాద్‌లోని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్, కెనడా వాణిజ్య కార్యాలయ అధికారి విక్రమ్ జైన్, ఆస్ట్రేలియా వీసా దరఖాస్తు కేంద్రం నుంచి రామకృష్ణ తదితరులున్నారు.

మరోవైపు సింగపూర్, చైనా, వియత్నాం, కొలంబియా, మలేషియా, బ్రెజిల్, ఉగాండా శరణార్థి శిబిరం సహా ప్రపంచవ్యాప్త దౌత్య కార్యాలయాల కాన్సులేట్ జనరళ్లు, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, భారత్‌లోని వివిధ కేంద్రాల నుంచి అభ్యాసకులు ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా పాల్గొనే ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ భాగస్వామ్యం కూడా విస్తృతంగా ఉంటుంది. ఈ అభ్యాస సందర్భంగా 'ఆయుష్ ఆహారం' కూడా పంపిణీ చేస్తారు.

అంతర్జాతీయ యోగ దినోత్సవానికి ముందు కీలక సన్నాహకంగా ఏటా కొనసాగే ఈ మహోత్సవం దేశవ్యాప్తంగా నిర్వహించే వివిధ పలు కార్యక్రమాలు, భారీ ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాల ద్వారా జన భాగస్వామ్య బలోపేతం సహా విస్తృత ప్రచారానికి ఉపకరణంగా ఉపయోగపడుతుంది.

సృజనాత్మకత పెంపునకు వేసవి శిబిరాలు దోహదం : ఎస్పీ నరసింహ

నల్గొండ, మే 2:చిన్నారుల శారీరక దృఢత్వం, సృజనాత్మకత పెంపు కోసం పోలీస్ వేసవి వినోద శిబిరం దోహద పడుతుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీసు వేసవి వినోద శిబిరంను ప్రారంభించి ఆయన మాట్లాడారు. వేసవిలో విద్యార్థులు, పోలీసు పిల్లల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యోగా, డాన్స్, క్రీడలు, నాటికలు, పెయింటింగ్స్ లాంటివి పిల్లల మానసిక ఉల్లాసానికి, జ్ఞాపకశక్తి పెంపొందించడానికి, శారీరక దృఢత్వానికి ఉపయోగ పడతాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యం నుంచే కష్టపడే తత్వాన్ని అలవాటు చేస్తూ గెలుపు, ఓటమిలను ఒకేవిధంగా తీసుకు నేలా ప్రేరేపించాలని సూచించారు.

సోషల్ మీడియా, మొబైల్ ఫోన్స్ నుండి దూరంగా ఉంచాలన్నారు. పోలీసు కుటుంబాల సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సబ్సిడరీ సెంట్రల్ క్యాంటీన్, అత్యాధునిక వ్యాయామశాల ఏర్పాటుతో పాటు వాలీబాల్, క్రికెట్, పరేడ్ మైదానాలను అభివృద్ధి చేశామన్నారు. పోలీసు వినోద శిబిరానికి హాజరైన విద్యార్థులు, పిల్లలతో కలిసి ఎస్పీ సరదాగా కాసేపు గడిపి క్రీడలు ఆడారు. యోగా, జుంబా డాన్స్ చేశారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు, ఇతర కారణాలతో అకాలంగా మరణించిన పోలీసు సిబ్బందికి ఈ నివాళి ఘటించారు.

పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన పోలీస్ సిబ్బంది పిల్లలను సన్మానించి నగదు ప్రోత్సాహకం అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, అర్మూడ్ డీఎస్పీ నరసింహ చారి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు వెంకటయ్య, రాజశేఖర్, అర్ఐలు ప్రవీణ్ కుమార్, జానయ్య, ఎస్ఐలు సాయిరాం, శ్రీకాంత్, ఐలయ్య, మహేష్, సైదులు, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్ఎస్ఐ సురేష్, హోంగార్డ్స్ ఆర్ఎన్ఐ పాల్గొన్నారు.

ప్రాజెక్ట్ 17ఏ స్వదేశీ అధునాతన స్టెల్త్ ఫ్రిగేట్ 'మహేంద్రగిరి' నౌకాదళానికి అప్పగింత

న్యూ ఢిల్లీ, మే 2:మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎమ్‌డీఎస్ఎల్)లో నిర్మించిన నీలగిరి- శ్రేణి (ప్రాజెక్ట్ 17ఏ)కి చెందిన ఆరో నౌకను, అదే శ్రేణికి చెందిన నాల్గో నౌక మహేంద్రగిరి (యార్డ్ 12654)ని 2026 ఏప్రిల్ 30న ముంబయిలోని ఎమ్‌డీఎస్ఎల్‌లో భారత నౌకాదళానికి అప్పగించారు. ఇది యుద్ధనౌకల రూపకల్పన, నిర్మాణ రంగంలో స్వయం-సమృద్ధి దిశగా కీలక ముందడుగును సూచిస్తుంది.

ప్రాజెక్ట్ 17ఏ ఫ్రిగేట్‌లు నౌకా వాణిజ్య రంగంలో ప్రస్తుత, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవడానికి రూపొందించిన బహుముఖ, బహుళ- కార్యసాధక వేదికలుగా నిలుస్తాయి. ఈ అత్యాధునిక ఫ్రిగేట్... నౌకాదళ సరికొత్త నమూనా, స్టెల్త్, ఫైర్ పవర్, ఆటోమేషన్, సర్వైవెబిలిటీ పరంగా గొప్ప పురోగతిని ప్రతిబింబిస్తుంది. యుద్ధనౌకల నిర్మాణ రంగంలో స్వయం-సమృద్ధికి ప్రశంసనీయ చిహ్నంగా నిలుస్తుంది. వార్‌షిప్ డిజైన్ బ్యూరో రూపొందించిన, వార్‌షిప్ ఓవర్‌సీయింగ్ టీమ్ (ముంబయి) పర్యవేక్షణలో నిర్మించిన ఈ P17A ఫ్రిగేట్‌లు... దేశీయ నౌకా రూపకల్పన, స్టెల్త్, సర్వైవెబిలిటీ, పోరాట సామర్థ్యంలో ఒక తరం ముందడుగును ప్రతిబింబిస్తాయి. సమీకృత నిర్మాణ తత్వంతో... ఈ నౌకను అంచనా కాలవ్యవధిలోనే నిర్మించి, నౌకాదళానికి అప్పగించారు.

P17 (శివాలిక్-శ్రేణి) నౌకలతో పోలిస్తే P17A నౌకలు అధునాతన ఆయుధ, సెన్సార్ వ్యవస్థను కలిగి ఉంటాయి. ఈ నౌకలను కంబైన్డ్ డీజిల్ లేదా గ్యాస్ (కోడాగ్) ప్రొపల్షన్ ప్లాంట్‌లతో రూపొందించారు. వీటిలో ప్రతి షాఫ్ట్‌పై కంట్రోలెబుల్ పిచ్ ప్రొపెల్లర్‌ను నడిపే ఒక డీజిల్ ఇంజిన్, ఒక గ్యాస్ టర్బైన్, అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ ప్లాట్‌ఫామ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఉంటాయి. ఈ శక్తిమంతమైన ఆయుధ, సెన్సార్ వ్యవస్థలో యాంటీ-నర్పేన్, యాంటీ-ఎయిర్, యాంటీ-సబ్‌మెరైన్ యుద్ధ వ్యవస్థలు ఉంటాయి.

2024, డిసెంబర్ 20న ఎమ్‌డీఎస్ఎల్ ద్వారా మొదటి P17A (నీలగిరి) నౌకను అప్పగించినప్పటి నుంచి, 17 నెలల కంటే తక్కువ వ్యవధిలోనే భారత నౌకాదళానికి అందించిన ఆరో P17A నౌక మహేంద్రగిరి. మహేంద్రగిరిని నౌకాదళానికి అప్పగించడం దేశీయ రూపకల్పన, నౌకా నిర్మాణం, ఇంజనీరింగ్ పరాక్రమాన్ని ప్రదర్శిస్తుంది. నౌకా రూపకల్పన, నౌకా నిర్మాణం రెండింటిలోనూ స్వయం-సమృద్ధి సాధనపై నౌకాదళ నిరంతర దృష్టిని ఇది ప్రతిబింబిస్తుంది. 75 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో 200కు పైగా ఎమ్ఎస్ఎమ్ఈలు ఎమ్‌డీఎస్ఎల్‌తో కలిసి పనిచేశాయి. దీని ద్వారా సుమారు 4,000 మంది ప్రత్యక్షంగా, 10,000 మందికి పైగా పరోక్ష ఉపాధిని పొందారు.

ఆర్మీ శిక్షణ కమాండ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన భారత రాష్ట్రపతి

న్యూ ఢిల్లీ, మే 2:భారత రాష్ట్రపతి, సాయుధ దళాల సుప్రీం కమాండర్ శ్రీమతి ద్రౌపది ముర్ము నేడు సిమ్లాలోని ఆర్మీ శిక్షణ కమాండ్ (ఏఆర్‌టీ ఆర్‌ఏసీ) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శ్రీ కవీందర్ గుప్తా, ఏఆర్‌టీఆర్‌ఏసీ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ దేవేంద్ర శర్మ ఆమెకు స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఏఆర్‌టీఆర్‌ఏసీ పరిణామక్రమం, భారత సైనిక సిబ్బంది కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి నాణ్యమైన శిక్షణ అందించడంలో ఏఆర్‌టీఆర్‌ఏసీ పోషిస్తున్న కీలక పాత్ర, చేపడుతున్న ప్రధాన కార్యక్రమాల గురించి జీఓసీ-ఇన్-సీ రాష్ట్రపతికి వివరించారు. ముఖ్యంగా డ్రోన్ శిక్షణకు ఇస్తున్న ప్రాధాన్యత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం కోసం తీసుకుంటున్న చర్యలు, 'రెడ్ టీమింగ్' భావనను ప్రవేశపెట్టడం, భారత సైన్యంలో డిజిటలైజేషన్, ఆటోమేషన్ దిశగా సాగుతున్న కార్యక్రమాల గురించి ఆయన వివరించారు.

యుద్ధ భావనల రూపకల్పన, భారత సైన్యానికి అవసరమైన వనరుల అభివృద్ధి, మిత్ర విదేశాలతో ఇతర రక్షణ విభాగాలతో విస్తృతమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉండటంలో ఏఆర్‌టీఆర్‌ఏసీ పాత్ర అత్యంత కీలకమని రాష్ట్రపతి ఈ సందర్భంగా కొనియాడారు. సైనిక వైభవం, ఆత్మనిర్భరత, వికసిత్ భారత్ సాధనలో ఇదొక కీలక సాధనమని ఆమె పేర్కొన్నారు. తన పరిధిలోని 32 అగ్రశ్రేణి శిక్షణ కేంద్రాల ద్వారా భారత సైన్యంలో వృత్తి నైపుణ్యాన్ని ఏఆర్‌టీఆర్‌ఏసీ పెంపొందిస్తుందని తెలిపారు. ఇది యుద్ధ కళ, విజ్ఞాన శాస్త్రంలో సైన్యానికి ఒక విశిష్టమైన దృక్పథాన్ని కల్పిస్తోందని ఆమె ప్రశంసించారు.

దేశాన్ని సురక్షితంగా, శక్తిమంతంగా తీర్చిదిద్దడంలో భాగంగా భారత సైన్యంలో శిక్షణపై హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శ్రీ కవీందర్ గుప్తా సమక్షంలో లెఫ్టినెంట్ జనరల్ దేవేంద్ర శర్మతో రాష్ట్రపతి తన అభిప్రాయాలను పంచుకున్నారు.

భారత సైన్యం కార్యాచరణ సంసిద్ధతను పెంపొందించడానికి ఏఆర్‌టీఆర్‌ఏసీ తన కృషిని ఇదే ఉత్సాహంతో కొనసాగించాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఏఆర్‌టీఆర్‌ఏసీలోని అన్ని స్థాయిల సైనిక అధికారులు, సిబ్బంది, రక్షణ పౌర అధికారులు చేస్తున్న అద్భుతమైన పనిని ఆమె అభినందించారు. భవిష్యత్తులో మరింత పటుదలతో, దీక్షతో పనిచేయాలని వారిని కోరారు.

లైవ్ ఈవెంట్స్ రంగంలో దేశాన్ని ప్రపంచస్థాయి కేంద్రంగా నిలిపే ప్రణాళికను సమీక్షించిన లైవ్ ఈవెంట్స్ డెవలప్‌మెంట్ సెల్ 4వ సమావేశం

న్యూ ఢిల్లీ, మే 2:సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ చంచల్ కుమార్ అధ్యక్షతన, లైవ్ ఈవెంట్స్ డెవలప్‌మెంట్ సెల్ 4వ సమావేశం 30 ఏప్రిల్ 2026న విజ్ఞాన్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి 9 కేంద్ర మంత్రిత్వ శాఖలు, 6 రాష్ట్రాలు సహా 12 మంది పరిశ్రమ సభ్యుల ప్రతినిధులు హాజరయ్యారు.

పరిశ్రమ అంచనాల ప్రకారం 2025 నాటికి రూ. 14,500 కోట్ల విలువ కలిగిన భారత వ్యవస్థీకృత లైవ్ ఈవెంట్ల రంగం... మీడియా, వినోద రంగంలో అత్యధిక వృద్ధి సాధించిన విభాగంగా ఆవిర్భవించింది. ఈ రంగాన్ని ప్రోత్సహించడం కోసం సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి అధ్యక్షతన జూలై 2025లో లైవ్ ఈవెంట్స్ డెవలప్‌మెంట్ సెల్‌ను సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. ఇందులో కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమ సంస్థలు, ఇతర భాగస్వాముల ప్రతినిధులు ఉన్నారు.

కన్సర్ట్ ఎకానమిని జాతీయ వృద్ధికి కీలక చోదక శక్తుల్లో ఒకటిగా నిలపాలని, 2030 నాటికి దేశాన్ని లైవ్ ఈవెంట్ల రంగంలో ప్రపంచస్థాయి కేంద్రంగా మార్చాలని, ఈ రంగంలో 1.5 నుంచి 2 కోట్ల వరకు అదనపు ఉద్యోగాలను సృష్టించాలనే లక్ష్యాన్ని ఎల్ఈడీసీ నిర్దేశించుకుంది. ఈ రంగం విలువ 2028 నాటికి 10 శాతం వృద్ధితో రూ.19,600 కోట్లకు చేరుకుంటుందని అంచనా.

ఈ సమావేశం సందర్భంగా, భారత లైవ్ ఈవెంట్స్ పరిశ్రమ వృద్ధికి సమన్వయ రోడ్‌మ్యాప్‌ను రూపొందించడంలో ఎల్ఈడీసీ పాత్రను ఎంఐబీ కార్యదర్శి ప్రముఖంగా ప్రస్తావించారు. మీడియా, వినోద పరిశ్రమలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాల్లో లైవ్ ఈవెంట్స్ రంగం ఒకటని, ఇది అనుబంధ రంగాల్లో ఉపాధి కల్పన, పర్యాటక ప్రోత్సాహం సహా ఆర్థిక వృద్ధికి గణనీయంగా దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

ఎల్ఈడీసీ చేపట్టిన వివిధ కార్యక్రమాల పురోగతిని ఎంఐబీ సంయుక్త కార్యదర్శి (ప్రసార విభాగం) శ్రీ పృథుల్ కుమార్ సమావేశంలో తెలియజేశారు. లైవ్ ఈవెంట్ అనుమతుల కోసం ఇండియా సినీ హబ్ (ఐసీహెచ్) పోర్టల్‌లో సింగిల్-విండో అనుమతుల వ్యవస్థను అభివృద్ధి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాలు ఐసీహెచ్ పోర్టల్‌ను స్వీకరించడం... లైవ్ ఈవెంట్ అనుమతుల ప్రక్రియను డిజిటలైజ్ చేయడంలో, సకాలంలో, పారదర్శకంగా, సమర్థంగా అనుమతులను అందించడంలో సహాయపడనుంది.

"భారత్‌లో లైవ్ ఈవెంట్ల కోసం లైసెన్సింగ్, అనుమతులను క్రమబద్ధీకరించే నమూనా కార్యనిర్వాహక ఉత్తర్వులు- 2026" ను ఈ నెల 31 తేదీలోగా ఆమోదించాల్సిన అవసరాన్ని సమావేశంలో స్పష్టం చేశారు. దీనిని 2026 మార్చి 13న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో పంచుకున్నారు. దేశంలోని లైవ్ ఈవెంట్స్ రంగం కోసం సరళీకృత, ప్రామాణిక నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు లక్ష్యంగా ఈ విధాన ప్రణాళికను రూపొందించారు.

"గ్రీన్‌ఫీల్డ్ వేదిక అభివృద్ధి" పై ముసాయిదా కాన్సెప్ట్ నోట్ గురించి, లైవ్ ఈవెంట్స్ విభాగానికి సంబంధించిన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఎల్ఈడీసీ చర్చించింది. ఎమ్ఈఎన్‌సీ, ఈఈఎమ్ఏల సహకారంతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ (ఐఐఎమ్‌సీ) త్వరలోనే లైవ్ ఈవెంట్స్‌లో సర్టిఫికేట్ కోర్సులను ప్రవేశపెట్టనుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ చంచల్ కుమార్ మాట్లాడుతూ... "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున లైవ్ ఈవెంట్స్ నిర్వహణ ప్రక్రియలను మరింత పటిష్ఠంగా, పారదర్శకంగా మార్చేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని నేను హామీ ఇస్తున్నాను" అని అన్నారు. "ఎల్ఈడీసీ సభ్యులందరూ పూర్తి ఏకాభిప్రాయంతో ఉన్నారు, ఇప్పుడు సమర్థంగా అమలు చేయడంపై ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంది" అని ఆయన జోడించారు.

దేశంలో లైవ్ ఈవెంట్స్ రంగం కోసం సహాయక, వృద్ధి-ఆధారిత వ్యవస్థను ప్రోత్సహించడానికి భాగస్వామ్య అందరితో కలిసి పనిచేయాలని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కొనసాగిస్తుందని శ్రీ చంచల్ కుమార్ ప్రకటించారు.

ఘనంగా తాళ్లపాక అన్నమాచార్య జయంతి ఉత్సవాలు

తిరుపతి, మే 2: వేంకటేశ్వర స్వామి పరమ భక్తుడైన తాళ్లపాక అన్నమాచార్యుల 618వ జయంతి ఉత్సవాలు శనివారం తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, స్థానిక కళాకారులు కలిసి ఆలపించిన సప్తగిరి సంకీర్తనల గోష్ఠిగానం భక్తులను భక్తిరసంలో ముంచెత్తింది. కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు', 'నారాయణ తే నమో నమో', 'ఎంత మాత్రమున ఎవ్వరు తలచిన', 'హరి అవతారమితడు అన్నమయ్య' వంటి కీర్తనలతో ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి డాక్టర్ మేడసాని మోహన్, సంచాలకులు డాక్టర్ లత, కళాకారులు, పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల ముఠాలను నిర్దాక్షిణ్యంగా అణిచివేసేందుకు మేం కృతనిశ్చయంతో ఉన్నాం: కేంద్ర హోం మంత్రి

న్యూఢిల్లీ, మే 2:సంఘటిత మాదకద్రవ్యాల అక్రమ రవాణా విషయంలో భారీ విజయం నమోదైంది. 'ఆపరేషన్ వైట్ స్లేట్' ద్వారా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ).. అంతర్జాతీయ కొకైన్ స్మగ్లింగ్ ముఠాను ఛేదించింది. ముంబయి, దాని పరిసర లాజిస్టిక్స్ కారిడార్ల నుంచి అక్రమ మార్కెట్లో సుమారు రూ. 1,745 కోట్ల విలువైన అత్యున్నత నాణ్యత కలిగిన 349 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకుంది.

గత ఆరు నెలలకు పైగా నిరంతరం నిఘా ఉంచి పక్కా సమాచారంతో చేపట్టిన ఈ ఆపరేషన్ ఘన విజయాన్ని నమోదు చేసింది.

ఖచ్చితమైన విశ్వసనీయ సమాచారం ఆధారంగా కలంబోలి - భివాండి కారిడార్‌లో (నవీ ముంబయి - ఠానే ప్రాంతం) బహుళ బృందాలు సమన్వయంతో దాడులు నిర్వహించాయి. గోదాములు, రహస్య రవాణా వ్యవస్థలను ఉపయోగిస్తూ అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ డ్రగ్ సరఫరా నెట్‌వర్క్‌ను ఈ దాడులు బట్టబయలు చేశాయి.

సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి స్పందించారు. "మాదకద్రవ్యాల ముఠాలను నిర్దాక్షిణ్యంగా అణిచివేసేందుకు మేం కృతనిశ్చయంతో ఉన్నాం. ముంబయిలో రూ. 1745 కోట్ల విలువైన అత్యున్నత నాణ్యత కలిగిన 349 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకోవడం ద్వారా ఒక ప్రధాన అంతర్జాతీయ మాదకద్రవ్యాల ముఠాను ఎన్‌సీబీ అణిచివేసింది. చిన్న పరిమాణంలోని మాదకద్రవ్యం ఆధారంగా దర్యాప్తు మొదలుపెట్టి దాని వెనుక ఉన్న భారీ నెట్‌వర్క్‌ను ఛేదించడంలో ఈ ఆపరేషన్ ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ అద్భుతమైన విజయాన్ని సాధించిన ఎన్‌సీబీ బృందానికి అభినందనలు" అని ఆయన పేర్కొన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వం, కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో విజయవంతం అయిన ఆ ఆపరేషన్.. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రభుత్వానికి ఉన్న 'జీరో టాలరెన్స్' విధానాన్ని తెలియజేస్తోంది.

రెండు దశల ఆపరేషన్‌లో భారీగా పట్టుబడిన డ్రగ్స్

మొదటి దశ దాడిలో భాగంగా నవీ ముంబయిలోని కలంబోలికి చెందిన సెక్టార్ కేడ బ్యూసీలోని కేడబ్యూసీ వేర్‌హౌసింగ్ కాంప్లెక్స్ సమీపంలో ఎంహెచ్-03-డీపీ-3803 రిజిస్ట్రేషన్ నంబర్ గల 'మారుతి సుజుకి సూపర్ క్యారీ (సీఎన్‌జీ)' వాహనాన్ని అడ్డుకొని తనిఖీ చేశారు. ఇందులో సుమారు ఒక్కోటి ఒక కిలో బరువు ఉన్న 136 కొకైన్ ప్యాకెట్లు లభ్యమయ్యాయి. క్రికెట్ ప్యాడ్‌లు, గ్లోజుల మధ్య ఈ కొకైన్‌ను అత్యంత రహస్యంగా దాచి ఉంచారు. ఈ క్రమంలో ఒక నిందితుడిని అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు.

నిందితుడిని విచారించగా.. ప్రధాన వేర్‌హౌసింగ్ కేంద్రమైన భివాండిలో మాదకద్రవ్యాలు దాచి ఉంచినట్లు వెల్లడైంది. వెంటనే రంగంలోకి దిగిన ఎన్‌సీబీ బృందం.. భివాండిలోని (ఠానే జిల్లా) రెహనాల్ గ్రామంలో ఉన్న రెహనాల్ బస్టాండ్ సమీపంలోని లక్ష్మణ్ కాంపౌండ్‌లో ఉన్న ఒక గోదాంపై రెండో దశ దాడి నిర్వహించింది. ఈ తనిఖీల్లో మరో 213 కిలోల (ఒక్కోటి 1 కిలో చొప్పున 213 ప్యాకెట్లు) కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

బట్టబయలైన అధునాతన రహస్య పద్ధతి

భారత్‌కు దిగుమతి చేసుకున్న ఒక యంత్రంలోని ఖాళీ ప్రదేశంలో ఈ మాదకద్రవ్యాలను దాచిపెట్టి తెప్పించినట్లు ప్రాథమిక విచారణలో భాగంగా వెల్లడైంది. ప్రతి ప్యాకెట్‌ను ఒక నల్లటి జిగట పదార్థంతో కూడిన పొరతో కలిపి మొత్తం 9 పొరల విభిన్న రకాల పాలిథిన్ కవర్లతో ప్యాక్ చేశారు.

భివాండిలోని వేర్‌హౌసింగ్ వ్యవస్థను దీని కోసం ఉపయోగించుకోవడం చూస్తుంటే దీని వెనుక ఒక వ్యవస్థీకృత రవాణా నెట్‌వర్క్ ఉన్నట్లు అర్థమవుతోంది. యంత్రాలలో కొకైన్‌ను దాచి దిగుమతి చేసుకోవడం, వాటిని గోదాములలో నిల్వ చేయడం, ఆపై ప్యాకెట్లను వెలికితీసి కింది స్థాయి ముఠాలకు సరఫరా చేయడం వంటి ప్రక్రియలు ఈ నెట్‌వర్క్ ద్వారా జరుగుతున్నాయి.

సూత్రధారుల కోసం ముమ్మర వేట

ఈ మొత్తం ఉదంతం వెనుక ఉన్న ప్రధాన సూత్రధారి, దీనిని పర్యవేక్షించే వ్యక్తులు, ఆర్థిక సాయం అందించేవారు, ఈ మాదకద్రవ్యాలను అందుకోవాల్సిన వారిని పట్టుకోవడానికి ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. సాధారణంగా భారత్‌లో ఏటా సగటున 200 నుంచి 300 కిలోల కొకైన్ పట్టుబడుతుంటుంది. అటువంటిది ఒకే ఆపరేషన్‌లో ఇంత పెద్ద మొత్తంలో పట్టుబడటం అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయంగా ఉంది.

పరిశోధన ప్రయోగశాల (సీ - ఏఆర్టీ) బహిరంగ క్షేత్ర పరిశీలనా కేంద్రానికి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, మే 2:భారత ప్రభుత్వ భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి సంస్థ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ (ఐఐటీఎం) విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నమూద్ర తీర వాతావరణ పరిశోధన ప్రయోగశాల (సీ-ఏఆర్టీ)ను ఏర్పాటు చేసింది. నిరంతర, సమగ్ర పరిశీలనలు, పరిశోధన భాగస్వామ్యాల కోసం ఆంధ్ర విశ్వవిద్యాలయం తన ప్రాంగణంలో బహిరంగ క్షేత్ర పరిశీలనా కేంద్రం స్థాపనకు భూమిని కేటాయించింది.

భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎం. రవిచంద్రన్ మే 1, 2026న విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్, ఐఐటీఎం డైరెక్టర్ డాక్టర్ సూర్యచంద్రరావు సమక్షంలో తీర ప్రాంత వాతావరణ పరిశోధన ప్రయోగశాల (సీ- ఏఆర్టీ)కు చెందిన బహిరంగ క్షేత్ర పరిశీలనా కేంద్రాన్ని ప్రారంభించారు. పరిశీలన వ్యవస్థను, నమూనా అంచనాలను మెరుగుపరిచే లక్ష్యంతో భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ చేపట్టిన 'మిషన్ మౌసమ్' లో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి.

ముఖ్య అతిథి భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎం. రవిచంద్రన్, గౌరవ అతిథి ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జి. పి. రాజశేఖర్, ఐఐటీఎం డైరెక్టర్ డాక్టర్ ఎ. సూర్యచంద్రరావు, ఆంధ్ర విశ్వవిద్యాలయం వాతావరణ, సముద్ర శాస్త్ర విభాగాల ఆధిపతి ప్రొఫెసర్ సి.వి. నాయుడు, ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం వి.ఆర్ రాజు, ఐఐటీఎం ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బి. పద్మ కుమారిలకు స్వాగతం పలకడంతో ఈ కార్యక్రమం మొదలైంది.

ఐఐటీఎం డైరెక్టర్ డాక్టర్ ఎ. సూర్యచంద్రరావు స్వాగత ఉపన్యాసం చేస్తూ ఐఐటీఎం పరిశోధనలు గురించి, తూర్పు తీరంలోని విశాఖపట్నంలో ఈ సముద్ర తీర వాతావరణ పరిశోధన ప్రయోగశాల ఏర్పాటు ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ వాతావరణ శాస్త్ర, సముద్ర శాస్త్ర విభాగంలో మొదటి దశలో అమర్చిన పరికరాలు, తీరప్రాంత వాతావరణ పరిశోధనలో భాగంగా రానున్న అత్యాధునిక రిమోట్ సెన్సింగ్, ప్రొఫైలింగ్, ఇన్-సిటు పరికరాల గురించి ఆయన తెలియజేశారు.

భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎం. రవిచంద్రన్, ఇతర ప్రముఖులు "సముద్ర తీర వాతావరణ పరిశోధన ప్రయోగశాల" సమాచార పత్రాన్ని విడుదల చేశారు. ఈ పత్రంలో పరిశోధన లక్ష్యాలు, అమలు వ్యూహం, సంస్థాగత భాగస్వామ్యం, అధునాతన వాతావరణ పరికరాలు, ప్రాంతీయ ప్రభావం వంటి అంశాలు ఉన్నాయి.

విశాఖపట్నంలోని "సముద్ర తీర వాతావరణ పరిశోధన ప్రయోగశాల"పై రూపొందించిన ఒక లఘు చిత్రాన్ని కూడా ఆయన విడుదల చేశారు

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జి. పి. రాజశేఖర్ ప్రారంభోపన్యాసం చేశారు. విశాఖపట్నంలో ఈ పరిశోధన ప్రయోగశాల స్థాపనలో ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఐఐటీఎం ఉమ్మడి కృషి ఎంతో కీలకమని ఆయన అన్నారు. ఐఐటీఎం, ఆంధ్ర విశ్వవిద్యాలయం మధ్య దీర్ఘకాలిక విజ్ఞాన భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో ఈ సదుపాయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది.

అన్ని వాతావరణ పరిస్థితులను, ముఖ్యంగా తీవ్రమైన వాతావరణ మార్పులను పర్యవేక్షించడానికి 'మిషన్ మౌసమ్' కింద ప్రస్తుత పరిశీలనా సామర్థ్యాన్ని (ప్రాంతీయ, కాలక్రమ పద్ధతులలో) మెరుగుపరచడానికి భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ ప్రణాళికలు, కార్యక్రమాలను కార్యదర్శి ఎం. రవిచంద్రన్ వివరించారు. దీనివల్ల వాతావరణ అంచనాలు మరింత కచ్చితంగా అందుతాయని ఆయన పేర్కొన్నారు. భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ సంస్థలు, రాష్ట్ర విశ్వవిద్యాలయాల మధ్య మరింత సహకారం అవసరాన్ని ఆయన ప్రముఖంగా తెలిపారు.

ఈ ప్రయోగశాల నుంచి మొదటి పరిశీలన ప్రారంభ సంకేతంగా భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి, ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, ఐఐటీఎం డైరెక్టర్ కలిసి ఒక వాతావరణ బెలూన్‌ను ఆకాశంలోకి వదిలారు. ఈ ప్రాంగణంలో ఇంపాక్ట్ డిస్డ్రోమీటర్, 2-డైమెన్షనల్ వీడియో డిస్డ్రోమీటర్ (2డీవీడీ), 3డీ ప్రింటెడ్ ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ (3 డీ- పీఏడబ్ల్యూఎస్), కన్వెన్షనల్ ఏడబ్ల్యూఎస్, ఎడ్డీ కోవేరియన్స్ టవర్ వంటి ఇతర పరికరాలను కూడా అమర్చారు. విశాఖపట్నంలో నేడు కురిసిన తొలి ఉరుములతో కూడిన జల్లుల వివరాలను ఈ పరికరాలు నమోదు చేశాయి. ఇలాంటి పరికరాలు వర్షపు బిందువుల పరిమాణాలు, ఆకారాలు సహా వాటి వంపిణీని అధిక రిజల్యూషన్‌లో పరిశీలించడానికి, వర్ష సూక్ష్మభౌతిక లక్షణాలు, టర్బ్యులెన్స్ ఫ్లక్స్‌లు, గాలి నమూనాలను స్పష్టంగా సేకరించడానికి సహాయపడతాయి. ఇవి ప్రక్రియల అవగాహనను మెరుగుపరచడంలోనే కాకుండా, సంఖ్యాత్మక నమూనాల ద్వారా కచ్చితమైన అంచనాలు రూపొందించడానికి ఈ సమాచారం ఎంతో కీలకం.

ఈ ప్రయోగశాల కోసం భవిష్యత్తులో సమకూర్చబోయే స్కానింగ్ విండ్ లైడార్, పోలారిమెట్రిక్ క్లౌడ్ - ప్రెసిపిటేషన్ డాప్లర్ రాడార్లు, ఫేజ్ అరే రాడార్లు, ప్రోటాన్ ట్రాన్స్‌ఫర్ రియాక్షన్ మాస్ స్పెక్ట్రోమీటర్ వంటి పరికరాలు వాతావరణాన్ని మరింత మెరుగ్గా అర్థం చేసుకోవడానికే కాకుండా, ప్రకృతి వైపరీత్యాలను అత్యంత కచ్చితత్వంతో అంచనా వేయడానికి సహాయపడతాయి.

ఈ తీర ప్రాంత వాతావరణ పరిశోధన ప్రయోగశాల జాతీయ వినియోగదారుల సదుపాయంగా సేవలందిస్తుంది. ఇది వేడి గాలి మేఘంగా మారి వర్షం కురిసే ప్రక్రియ నిర్ధారణకు తోడ్పడే పరిశోధనా పరిశీలనను అందిస్తుంది. వాతావరణ అంచనా నమూనాలలో పారామిటరైజేషన్ విధానాలను మెరుగుపరుస్తుంది. ముందస్తు అంచనా సామర్థ్యాన్ని పెంచడానికి, నమూనా మూల్యాంకనం కోసం డేటా అసిమిలేషన్ ప్రయోగాలను సాధ్యం చేస్తుంది. తుపాన్లు, తీవ్రమైన వాతావరణ పరిస్థితులపై ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను మెరుగుపరచడం ద్వారా విపత్తు నిర్వహణకు ఎంతగానో సహకరిస్తుంది.

శనగ, జొన్న పంటలు కొనుగోలు చేయాలని జాతీయ రహదారిపై నిరసన

ఆదిలాబాద్, మే 2:రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో నిరసన తప్పదని మాజీ మంత్రి జోగు రామన్న (ఏనీణబీ ఖీజీఏజీనినిజీ) అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

యాసంగిలో రైతులు పండించిన శనగ, జొన్న పంటలు కొనుగోలు చేయాలంటూ బేల మండలం కొబ్బయి వద్ద మాజీ మంత్రి జోగు రామన్న శనివారం జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో మహారాష్ట్ర- ఆదిలాబాద్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి . ఈ సందర్భంగా సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులను అక్కడి నుంచి తరలించారు.

పెన్షన్ల పంపిణీలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై మండిపడ్డ చిరుమర్తి లింగయ్య

నల్గొండ, మే 2:నల్గొండ జిల్లా నకిరేకల్ మున్సిపాలిటీలో పింఛన్ల పంపిణీలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నకిరేకల్ మున్సిపాలిటీలో దాదాపు 3000 మంది పెన్షన్‌దారులు ఉన్నారని.. కానీ ప్రస్తుతం ఒకే కేంద్రంలో పెన్షన్ పంపిణీ చేయడం వల్ల వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎండాకాలంలో గంటల తరబడి నిలబడి పెన్షన్లు తీసుకోవడం వారికి మరింత కష్టంగా మారిందని పేర్కొన్నారు.

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని కనీసం నాలుగు కేంద్రాల్లో పెన్షన్ పంపిణీ చేపట్టాలని చిరుమర్తి లింగయ్య సూచించారు. బాబాసాహెబ్ గూడెం, మూసీ రోడ్, చీమలగడ్డతో పాటు అదనంగా మరో కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. అలాగే టెంట్లు, తాగునీటి సదుపాయం, కూర్చునే ఏర్పాట్లు తప్పనిసరిగా కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి సదుపాయాలు కల్పిస్తూ సక్రమంగా పెన్షన్లు పంపిణీ చేశామని గుర్తుచేశారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతో పెన్షన్ తీసుకోవడానికి వచ్చిన వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చిరుమర్తి లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు వెంటనే చర్యలు చేపట్టి, అందరికీ సులభంగా పెన్షన్ అందేలా చూడాలని డిమాండ్ చేశారు.

తమకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు..

వెంటనే చర్యలు తీసుకొని, అందరికీ సులభంగా మరియు గౌరవంగా పెన్షన్ పంపిణీ చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు.

నేడు జూలూరుపాడులో భారీ హిందూ సమ్మేళనం

-విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ పిలుపు

ఖమ్మం, మే 2: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని చంద్రు గొండ రోడ్డు, గుండెమ్మడి సమీపంలో గల ఆర్కే ఫంక్షన్ హాల్‌లో ఆదివారం (మే 3వ తేదీ) ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న "హిందూ సమ్మేళనం" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లను కమిటీ సభ్యులు విడుదల చేశారు. ?ఈ సందర్భంగా హిందూ సమ్మేళనం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సొడె శ్రీరామ్ మాట్లాడుతూ.. "గడప లోపల కులం.. గడప దాటితే మనమంతా హిందువులం" అనే నినాదంతో ఈ భారీ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఉన్న భేదాలను పక్కన పెట్టి, ధార్మిక, సాంస్కృతిక విలువలను రక్షించుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఐక్యతా సందేశాన్ని ప్రతి ఇంటికీ చేరవేయాలన్నదే తమ ముఖ్య ఉద్దేశమని, గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఈ సమ్మేళనం చారిత్రాత్మకంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ, హిందూ బంధువులంతా స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ మహా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నభ్యులు చెంగల నరసింహారావు, వందనపు కమలాకర్, యలమద్ది సాయి కృష్ణ, ఇజ్జడి మురళి కృష్ణ, వేల్పుల బోసు, ఉడత వెంకటేశ్వరరావు, బండ్ల వెంకటేశ్వర రావు, పెండ్యాల నరేష్, నరేంద్ర, వేముల నాగేశ్వరావు, వూకె నాగేశ్వరావు, కృష్ణ ప్రసాద్, సోడె నరేంద్రనాథ్ భగవత్ పాల్గొన్నారు.

ఘనంగా తాళ్లపాక అన్నమాచార్య జయంతి ఉత్సవాలు

తిరుపతి, మే 2: వేంకటేశ్వర స్వామి పరమ భక్తుడైన తాళ్లపాక అన్నమాచార్యుల 618వ జయంతి ఉత్సవాలు శనివారం తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, స్థానిక కళాకారులు కలిసి ఆలపించిన సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం భక్తులను భక్తిరసంలో ముంచెత్తింది. ' బ్రహ్మకడిగిన పాదము', ' కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు', ' నారాయణ తే నమో నమో', 'ఎంత మాత్రమున ఎవ్వరు తలచిన ' , ' హరి అవతారమితడు అన్నమయ్య ' వంటి కీర్తనలతో ఎంతగానో ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి డాక్టర్ మేడసాని మోహన్, సంచాలకులు డాక్టర్ లత, కళాకారులు, భక్తులు పాల్గొన్నారు.

జీవితంలో ఉన్నత స్థాయికి రావాలంటే వీటికి దూరంగా ఉండాలి

-నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్

నల్గొండ, మే 2:జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే చెడు అలవాట్లు, వ్యసనాలను దూరంగా ఉంచాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. యువత క్రమ శిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకుంటేనే విజయాన్ని సాధించగలరని తెలిపారు. సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తారన్నారు. ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ, ఉమెన్ ఢ చైల్డ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కలెక్టర్ హాజరై మాట్లాడారు.

అనంతరం ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం అలాగే సమాజానికి తీవ్ర హానిని కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు స్నేహితుల ప్రభావం, ఆసక్తి లేదా ఒత్తిడి కారణంగా డ్రగ్స్ వైపు మళ్లడం ప్రమాదకరమని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు, గుండె, కాలేయం వంటి ముఖ్య అవయవాలు దెబ్బతింటాయని, మానసికంగా ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. అలాగే చదువుపై ఏకాగ్రత కోల్పోవడం, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాలకు దారితీసే పరిస్థితులు ఏర్పడుతాయని తెలిపారు.

ఎవరైనా డ్రగ్స్ ఆఫర్ చేసినప్పుడు స్పష్టంగా "కాదు" అని చెప్పాలని, చెడు స్నేహితులను దూరంగా ఉంచుకోవాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే 100 లేదా 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ వినియోగం చట్టవిరుద్ధమని, దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహేలక్ష్మయ్య, ఉమెన్ ఢ చైల్డ్ సేఫ్టీ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రంగపేటలో కుక్కల దాడిలో 15 గొర్లు మృతి..

ఘటనాస్థలిని పరిశీలించిన డాక్టర్లు, ప్రజాప్రతినిధులు

కరీంనగర్, మే 2: గొర్లే ఉపాధిగా పెంచుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న కుటుంబాన్ని కుక్కల గుంపు గొర్రెల మందపై పడి దాడి చేయడంతో 15 గొర్రెలు మృతి చెందాయి.

కాగా ఐదు గొర్రెలు తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం రంగపేట గ్రామానికి చెందిన మారం రాయలింగు రోజు వారిగా గొర్రెల మందను బందోబస్తు ఏర్పాటు చేసి ఉంచాడు.

ఆంధ్రప్రదేశ్.. అరుణాచల్ ప్రదేశ్.. హర్యానా.. చండీగఢ్.. మధ్యప్రదేశ్.. ఛత్తీస్‌గఢ్‌లలో జనగణన-2027 కింద గృహ వివరాల సేకరణ ప్రారంభం

న్యూఢిల్లీ, మే 2:దేశంలో తాజా జనగణన కింద ప్రకటించిన 15 రోజుల స్వీయ నమోదు గడువు ముగిసిన నేపథ్యంలో జనగణన-2027 తొలి దశలో భాగంగా ఇళ్ల జాబితా, గృహ గణన (హెచ్ఎల్ఓ) కార్యకలాపాలు ప్రారంభవ ుయ్యాయి. ఈ మేరకు ఆంధ్రప్రద ేశ్, అరుణాచల్ ప్రదేశ్, హర్యానా, చండీగఢ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ సహా 6 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ప్రక్రియ మొదలైంది. దీనికింద ఈ నెల 30 వరకూ సుశిక్షిత గణన అధికారులు సంబంధిత నమూనా సేకరణ కోసం ఇంటింటికీ వెళ్తారు.

జనగణనలో స్వీయ నమోదు సదుపాయం కల్పించిన దృష్ట్యా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) ప్రాంతం, రాజస్థాన్, మహారాష్ట్ర, మేఘాలయ, జార్ఖండ్ లలోనూ నేటినుంచి ప్రారంభ మైంది. ఈ ఆన్‌లైన్ సదుపాయం ఈ నెల 15 వరకూ పౌరులకు అందుబాటులో ఉంటుంది. తదనుగుణంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అధికారులు ఈ నెల 16 నుంచి జూన్ 14 వరకూ ఇంటింటికీ వెళ్లి, జాబితా రూపొందించే పని చేపడతారు.

మరోవైపు బీహార్‌లో ప్రకటిత 15 రోజుల స్వీయ నమోదు వ్యవధి నేటితో ముగియడంతో ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించే పని ఈ నెల 2 నుంచి 31వ తేదీ వరకూ కొనసాగుతుంది.

జనగణన-2027లో తొలిసారి ప్రవేశపెట్టిన స్వీయ నమోదు సదుపాయంపై ప్రజల స్పందన ప్రోత్సాహకరంగా ఉంది. తాజా జనగణన కోసం అనుసరిస్తున్న డిజిటల్ విధానం కింద ఇప్పటిదాకా సుమారు 82 లక్షల కుటుంబాలు అధికారిక ఎ ో ం ్ బ ల ్ (బవ.ఇవనిబబీబ.ణనీల.తిని) ద్వారా ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకున్నాయి.

దేశ పౌరులు తమ వివరాలను సురక్షితంగా సులభంగా ఆన్‌లైన్‌లో సమర్పించడానికి వీలుగా వినియోగించగల డిజిటల్ వేదిక ద్వారా క్షేత్రస్థాయి గణనకు ముందే ఈ సదుపాయం కల్పించారు. జనగణన కార్యకలాపాల డిజిటలీకరణలో ఇదొక కీలక మలుపుగా నిలుస్తుంది. ఈ విధానంతో లభించే సదుపాయం, సౌకర్యం, భాగస్వామ్యంలో ఎంతో సౌలభ్యంగా ఉండటంపై విస్తృత ప్రశంసలు లభిస్తున్నాయి. స్వీయ నమోదు పూర్తిచేసిన పౌరులు, తమకు జారీ అయిన గుర్తింపు కార్డును భద్రపరచుకోవాల్సి ఉంటుంది. అనంతరం గృహ గణన ప్రక్రియలో భాగంగా క్షేత్ర నందర్శనకు వచ్చే గణన అధికారికి దాన్ని చూపించాల్సి ఉంటుంది. స్వీయ నమోదు ప్రక్రియను అనునరించని గృహాలను ఇంటింటి నందర్శనలో అధికారులు జాబితాలో చేరుస్తారు.

సమగ్ర, సముచిత నమోదుకు భరోసాగా మునువటి సంప్రదాయ ఇంటింటి గణన విధానాన్ని కొనసాగిస్తూనే, తొలిసారి డిజిటల్ ఉపకరణాలను కూడా ఈ ప్రక్రియలో వినియోగిస్తున్నారు. క్షేత్రస్థాయి సందర్శన సమయంలో గణన అధికారులు మరింత కచ్చితత్వంతో, వేగంగా పని చేసేందుకు వీలుగా డిజిటల్ పద్ధతిలో నమాచార సేకరణ కోసం ప్రత్యేక మొబైల్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తారు.

గృహాల జాబితా, గృహ గణన దశలో ఇంటింటి పరిస్థితులు, కుటుంబ వివరాలు, అందుబాటులోగల సౌకర్యాలు, ఆయా కుటుంబాల ఆస్తుల సంబంధిత సమాచారాన్ని 33 నిర్దేశిత ప్రశ్నల నహిత నిర్మాణాత్మక ప్రశ్నావళి ద్వారా సేకరిస్తారు. ఈ దశలో సేకరించే వివరాలు జనగణన-2027 తదుపరి లెక్కింపు దశకు పునాదిగా ఉపయోగపడతాయి.

ఇక తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాల్లో ప్రకటిత షెడ్యూల్ ప్రకారం ప్రస్తుతం స్వీయ నమోదు సదుపాయం కొనసాగుతోంది. అలాగే, జాతీయ రాజధాని ప్రాంతంలోని 'ఎన్‌డీఎంసీ' ప్రాంతం, ఢిల్లీ కంటోన్మెంట్ బ ో ర ్ డ ్ త ో ఎ ా ట ు అండమాన్-నికోబార్ దీవులు, దాద్రా-నాగర్ హవేలీ, దమన్, దయ్యూ, గోవా, కర్ణాటక, లక్షద్వీప్, మిజోరం, ఒడిషా, సిక్కిం, ఉత్తరాఖండ్‌లలో గృహాల జాబితా, గృహ గణన కింద క్షేత్ర స్థాయి కార్యకలాపాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి.

దేశవ్యాప్తంగా జనగణన చట్టం-1948 కింద సేకరించే ఈ సమాచారం మొత్తం అత్యంత గోప్యంగా ఉంటుంది. దీన్ని గణాంక ప్రయోజనాల కోసం, ప్రగతి ప్రణాళికల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తారు. ఈ నేపథ్యంలో ప్రకటిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పౌరులు గృహాల జాబితా సేకరణ సమయంలో లెక్కింపు అధికారులకు పూర్తిగా సహకరించాలని, ఈ కీలక జాతీయ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని ప్రభుత్వం కోరుతోంది.

57వ అంతర్జాతీయ భారతీయ చలనచిత్రోత్సవ సంచాలకునిగా శ్రీ అశుతోష్ గోవారికర్ నియామకం

న్యూఢిల్లీ, మే 2:గోవాలో జరగనున్న 57వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం (ఐఎఫ్ఎఫ్ఐ) సంచాలకునిగా ప్రముఖ చలనచిత్ర నిర్మాత శ్రీ అశుతోష్ గోవారికర్‌ను సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నియమించింది.

శ్రీ గోవారికర్ భారతీయ సినిమాకు విశిష్టమైన సేవలం దించిన ప్రముఖ చలనచిత్ర నిర్మాత. ఐఎఫ్ఎఫ్ఐతో ఆయనకు దశాబ్దాల అనుబంధం ఉంది. ఇది చలనచిత్ర కళల పరిణామం, అంతర్జాతీయ సినిమా సంస్కృతితో ఆయనకున్న ప్రగాఢ అనుబంధాన్ని ప్రతిబింబిస్తుంది.

ఈ నియామకం పట్ల తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, శ్రీ గోవారికర్ ఇలా అన్నారు... "గోవాలో జరిగే ప్రతిష్టాత్మక 57వ అంతర్జాతీయ భారత చలనచిత్రోత్సవానికి ఫెస్టివల్ డైరెక్టర్‌గా సేవ చేయడం నాకు అపారమైన గౌరవాన్ని, ఆనందాన్ని ఇస్తుంది. ఈ ఉత్సవ పరిణామక్రమాన్ని చూస్తుండడం నా అదృష్టం. 1984లో తొలిసారి ఈ ఉత్సవాలకు హాజరైనప్పటి నుంచి, 2024లో అంతర్జాతీయ సినిమాకు జ్యూరీ అధ్యక్షుడిగా పనిచేసే వరకు దీనితో నా అనుబంధం కొనసాగుతూ వస్తోంది".

"1952 నుంచి దశాబ్దాలుగా ఎంతోమంది ఉత్సవ కమిటీ సభ్యులు రూపొందించిన, అభివృద్ధి చేసిన, విస్తరించిన ఈ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లడం ఒక గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఇప్పుడు ఈ నూతన బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉంది. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖతోనూ, గోవా ప్రభుత్వంతోనూ కలిసి సమన్వయంతో పనిచేయడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని ఆయన జోడించారు.

1952లో స్థాపించిన అంతర్జాతీయ భారత చలనచిత్రోత్సవం... ఆసియాలోని ప్రముఖ చలనచిత్రోత్సవాల్లో ఒకటిగా నిలుస్తూ, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహిస్తూ, ప్రపంచ సినిమాలోని ప్రతిభను ప్రదర్శించే ప్రధాన వేదికగా పనిచేస్తోంది.

1952లో ప్రారంభమైన భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం దక్షిణాసియాలోనే పురాతనమైన, అతిపెద్ద సినిమా వేడుకగా నిలుస్తుంది. నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్... భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ... గోవా రాష్ట్ర ప్రభుత్వం... గోవా ఎంటర్‌టెన్‌మెంట్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవం ప్రపంచ సినిమాకు ప్రధాన కేంద్రంగా ఎదిగింది. ఇక్కడ అలనాటి అపురూప చిత్రాలు, సాహసోపేతమైన ప్రయోగాత్మక చిత్రాలు, లెజెండరీ మాస్ట్రోలు, నిర్భయంగా రూపొందించిన తొలి సినిమాలు ఒకే చోట కలిసి ఈ వేదికలకు హాజరైన ప్రేక్షకులను అలరిస్తాయి.

ఐఎఫ్ఎఫ్ఐకి దాని విభిన్న కళల సమ్మేళనమే గొప్ప శక్తిని స్తుంది. అంతర్జాతీయ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు, మాస్టర్‌కా ్లస్‌లు, ఘన నివాళులతోపాటు... ఆలోచనలు, ఒప్పందాలు, సహకారాలకు అపార అవకాశాలను అందించే శక్తిమంతమైన వేవ్స్ ఫిల్మ్ బజార్ వంటి కార్యక్రమాలు ఐఎఫ్ఎఫ్ఐని మరింత అద్భుత వేదికగా మారుస్తున్నాయి. నవంబర్ 2026లో అందమైన గోవా తీరప్రాంతంలో ప్రదర్శితమయ్యే 57వ ఎడిషన్.... భాషలు, రూపాలు, సాంకేతికతలు, సరికొత్త కథన సంప్రదాయాలకు సంబంధించిన వైవిధ్యభరితమైన విస్తృత శ్రేణిని ఒకచోట చేర్చనుంది.

డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలిద్దాం.. భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం.. సిరిసిల్ల ఎస్పీ మహేశ్ బి.గితే పిలుపు

రాజన్న సిరిసిల్ల, మే 2:(నేటినిజం ప్రతినిధి): డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బి. గితే పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా శనివారం సిరిసిల్లలో నిర్వహించిన 2ఐ రన్‌లో విద్యార్థులు, క్రీడాకారులతో కలిసి పాల్గొన్నారు.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి పౌరుడూ బాధ్యతగల వారిగా వ్యవహరించి, డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి పక్కా ప్రణాళికతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతినడంతో పాటు, ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుందని చెప్పారు. అలాగే డ్రగ్స్ వినియోగం శారీరక నష్టాలకే పరిమితం కాకుండా మానసిక సమస్యలు, సామాజిక రుగ్మతలను కూడా పెంచుతుందని వివరించారు.

ప్రతి విద్యార్థి , యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాదకద్రవ్యాల వల్ల వచ్చే అనార్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో నెంబర్ 8712671111 కి లేదా పోలీస్ వారికి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

పంచాయితీల ఆర్థిక స్వావలంబనను బలోపేతం చేయడంపై దృష్టి సారించనున్న ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమం

న్యూ ఢిల్లీ, మే 2:హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ సంస్థ (ఎన్ఐఆర్డీ, పీఆర్) వేదికగా 2026 మే 2న ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమంపై భారత ప్రభుత్వ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఒక అవగాహన నదస్సును నిర్వహిస్తోంది. కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్ ఈ సదస్సును ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి ముక్త శేఖర్, తెలంగాణ ప్రభుత్వ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. దాన కిషోర్, రాష్ట్ర ప్రభుత్వ ఇతర ఉన్నతాధికారులు, ఎన్ఐఆర్డీ, పీఆర్ అధ్యాపక బృందం పాల్గొంటారు. వీరితో పాటు గృహ, పట్టణాభివృద్ధి సంస్థ, జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు ఉన్నతాధికారులు, తెలంగాణవ్యాప్తంగా ఉన్న పంచాయతీ ప్రతినిధులు, నిర్వాహకులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.

కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ చేపట్టిన గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్జీఎస్ఏ) పథకంలో భాగంగా ఆత్మనిర్భర్ పంచాయతీ అనే కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొనే వారికి ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమ దార్శనికత, లక్ష్యాలు, కార్యాచరణ విధానాన్ని పరిచయం చేస్తారు. ముందుగా కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్ ప్రసంగిస్తూ.. ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమ దార్శనికతను వివరిస్తారు. అనంతరం జాతీయ విధాన లక్ష్యాలు, సాంకేతిక ప్రణాళిక, ఆశించిన ఫలితాలపై వివరణాత్మక ప్రదర్శన ఉంటుంది. ఆత్మనిర్భర్ పంచాయతీ వేదికను ప్రత్యక్షంగా ప్రదర్శించి అప్లికేషన్, డిజిటల్ డ్యాష్‌బోర్డ్‌ల పనితీరును వివరిస్తారు. దీని ద్వారా ప్రతి స్థాయిలోని పంచాయతీలకు ఈ ప్రక్రియ సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి వస్తుంది. ప్రశ్నోత్తరాల కార్యక్రమం ద్వారా భాగస్వాములందరూ మంత్రిత్వ శాఖతో నేరుగా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకునే మంచి అవకాశం పొందుతారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చురుకైన భాగస్వామ్యాన్ని చాటిచెబుతూ.. ఈ కార్యక్రమంపట్ల తెలంగాణ రాష్ట్రం తన నిబద్ధతను, ప్రాధాన్యతలను తెలియజేస్తుంది. గ్రామీణ ప్రాజెక్టుల అభివృద్ధిలో తమకున్న నైపుణ్యం, ఆర్థిక సహాయం అందించే దిశగా హడ్కో, నాబార్డ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ఈ కార్యక్రమానికి మద్దతునిస్తున్నాయి.

అర్హత కలిగిన గ్రామ పంచాయతీలు, బ్లాక్ పంచాయతీలకు తమ సొంత ఆదాయ వనరులను బలోపేతం చేసేలా, ఆర్థికంగా లాభదాయకమైన, బ్యాంకుల నుంచి రుణాలు పొందగలిగే ప్రాజెక్టులను రూపొందించడంలో, అమలు చేయడంలో ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమం తోడ్పాటునందిస్తుంది. ఒక పారదర్శకమైన జాతీయ స్థాయి పోటీ ప్రక్రియ ద్వారా ఎంపిక చేసిన పంచాయతీ ప్రతిపాదనలకు, ప్రాజెక్టు అభివృద్ధి దశ నుంచి నిధుల సేకరణ పూర్తయ్యే వరకు ప్రత్యేక సాంకేతిక సహాయం లభిస్తుంది. ఈ ప్రాజెక్టులకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం, సీఎస్ఆర్ నిధులు, బ్యాంకు రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాల అనుసంధానం ద్వారా అవసరమైన మద్దతు లభిస్తుంది. గ్రామ సభల తప్పనిసరి ఆమోదం ద్వారా ప్రణాళికా రచనలో సామాజిక భాగస్వామ్యాన్ని నిర్ధారిస్తారు. పంచాయతీల నుంచే ఆలోచనలు వస్తాయి. వాటిలో ఉత్తమమైన ఆలోచనలను సాంకేతిక సహాయంతో బ్యాంకుల నుంచి రుణాలు పొందే ప్రాజెక్టులుగా అభివృద్ధి చేస్తారు. నాలుగేళ్ల అమలు కాలవ్యవధిగల ఈ కార్యక్రమం.. ఆర్థికంగా ఆత్మవిశ్వాసం కలిగిన కొత్త తరం స్వయం సమృద్ధి పంచాయతీలను నిర్మించాలని ఆకాంక్షిస్తోంది. ఆర్థిక స్వతంత్రత, ఉత్తమ స్థానిక పాలన ఒకదానితో ఒకటి కలిసి సాగుతాయని నిరూపించే ఉదాహరణలుగా ఈ పంచాయతీలు నిలుస్తాయి.

దేశంలోనే తొలి బహుళ లేన్ల అవాంతరాలు లేని టోలింగ్ వ్యవస్థను గుజరాత్‌లో ప్రారంభించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, మే 2:గుజరాత్‌లోని జాతీయ రహదారి 48 సూరత్-భరూచ్ విభాగంలో ఉన్న చోరాసి టోల్ ప్లాజా వద్ద దేశంలోనే మొట్టమొదటి బహుళ-లేన్ల అవాంతరాలు లేని టోలు వసూలు వ్యవస్థను (మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో- ఎంఎల్ఎఫ్ఎఫ్) కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ప్రారంభించారు. ఈ అత్యాధునిక వ్యవస్థ ద్వారా వాహనాలు ఎక్కడా ఆగాల్సిన అవసరం లేకుండానే టోల్ వసూలు జరుగుతుంది. ఇందుకోసం 'ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్' (ఏఎన్‌పీఆర్,) ఫాస్ట్‌ట్యాగ్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు.

దేశ టోలింగ్ వ్యవస్థ డిజిటలైజేషన్‌లో, జాతీయ రహదారుల మౌలిక సదుపాయాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకరించడంలో ఈ ఎంఎల్ఎఫ్ఎఫ్ వ్యవస్థ ప్రవేశం ఒక కీలక మైలురాయి. ఈ విధానం వల్ల ప్రయాణ సమయం గణనీయంగా తగ్గడమే కాకుండా, రహదారులపై రద్దీ తగ్గుతుంది. ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. వాహనాల ఉద్గారాలు తగ్గడంతోపాటు టోల్ నిర్వహణలో మానవ ప్రమేయం కనిష్ట స్థాయికి చేరుకుంటుందని భావిస్తున్నారు.

ఈ సందర్భంగా శ్రీ గడ్కరీ మాట్లాడుతూ.. అడ్డంకులు లేని టోలు వసూలు వ్యవస్థ పౌరుల జీవన సౌలభ్యాన్ని మెరుగుపరుస్తుందని, అలాగే దేశవ్యాప్తంగా వస్తువుల రవాణాను వేగంగా సాగేలా చేయడం ద్వారా వ్యాపార సౌలభ్యాన్ని ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ దార్శనిక నాయకత్వంలో.. సమర్థవంతమైన, పారదర్శకమైన, ప్రయాణికులకు అనుమైన ప్రపంచ స్థాయి సాంకేతిక మౌలిక సదుపాయాలను నిర్మించడంలో ప్రభుత్వ నిరంతర నిబద్ధతకు ఈ కార్యక్రమం నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు.

మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బ్రిక్స్ మహిళా వర్కింగ్ గ్రూప్ తొలి సన్నాహక సమావేశం

న్యూ ఢిల్లీ, మే 2:బ్రిక్స్ బృందానికి భారత్ అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 30, 2026న 'బ్రిక్స్ మహిళా వర్కింగ్ గ్రూప్' మొదటి సన్నాహక సమావేశాన్ని వర్చువల్ విధానంలో నిర్వహించింది.

ఈ సమావేశంలో బ్రిక్స్ సభ్య దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. వీరితో పాటు కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, ఐక్యరాజ్యనమితి మహిళా విభాగం, భారత వాణిజ్య, పరిశ్రమల మండలి సమాఖ్య (ఎఫ్ ఐనీసీఐ) వంటి భాగస్వాములు కూడా ఈ భేటీకి హాజరయ్యారు.

మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీమతి కారోలిన్ ఖోంగ్వార్ దేశ్‌ముఖ్ ప్రతినిధులందరికీ స్వాగతం పలికి, చర్చలకు నాంది పలికారు.

భారత్ అధ్యక్షతన జరుగుతున్న ఈ బ్రిక్స్ సమావేశం, 'స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం' ఇతివృత్తం స్ఫూర్తితో సాగింది..ఈ సమావేశంలో ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ఉమ్మడి నవాళ్లపై విస్తృత చర్చలు జరిగాయి. వాటిని నాలుగు ప్రాధాన్యత రంగాలుగా విభజించారు. అవి: 1. పాలన, నాయకత్వంలో మహిళలు; 2. ఆర్థిక, డిజిటల్ సమ్మిళితత్వం; 3. మహిళా పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి; 4. వాతావరణ చర్యలు, ఆహార భద్రత, పోషకాహారంలో మహిళల పాత్ర.

ఆర్థిక వృద్ధి, సుపరిపాలన, సామాజిక మహిళలను కీలక శక్తిగా గుర్తిస్తూ... మహిళా నేతృత్వంలోని అభివృద్ధిని ప్రోత్సహించడంలో దేశ నిబద్ధతను ఈ నమావేశం పునరుద్ఘాటించింది.

బ్రిక్స్ సభ్య దేశాలు తమ ప్రసంగాల్లో... ఈ సమావేశానికి భారత్ అధ్యక్షత వహించడాన్ని అభినందించాయి. సహకారం, అభ్యాన స్ఫూర్తిని చాటుతూ భారత్ప్రతిపాదించిన ప్రాధాన్యతా రంగాలకు తమ మద్దతును ప్రకటించాయి.

ఈ చర్చలు కేరళలోని కొచ్చిలో జరగనున్న బ్రిక్స్ మహిళా వర్కింగ్ గ్రూప్ సమావేశం (6, 7 జూలై 2026), బ్రిక్స్ మహిళా మంత్రుల సమావేశంలో (8, 9 జూలై 2026) రూపుదిద్దుకోనున్న కీలక ఫలితాలకు దోహదపడనున్నాయి.

కొనుగోలు కేంద్రాల్లో దోపిడిని అరికట్టాలి : వి.కోటేశ్వర్ రావు

నల్గొండ, మే 2:ధాన్యం విఫలమైందన్నారు. లారీల కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న కారతతో కొనుగోలు నిలిచిపోవ దోపిడిని అరికట్టాలని అఖిల దంతో ఎర్రని ఎండలో రైతులు భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర తీవ్ర ఇబ్బందులు పడుతున్నా గౌరవ అధ్యక్షుడు వి.కోటేశ్వర్ అధికారులకు పట్టింపు లేకుండా రావు అన్నారు. కట్టంగూర్ పోయిందని ఆవేవన వ్యక్తం మండలం ఈదులూరు గ్రామంలో చేశారు.

శనివారం బూరుగు అంజయ్య కేంద్రాల్లో కనీస సౌకర్యాలు విజ్ఞాన కేంద్రంలో జరిగిన జిల్లా నిర్వాహకులు ఏర్పాటు చేయకపో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వడంతో రైతులు నానా అవస్థలు ఆయన మాట్లాడారు. రైతులు పడుతున్నారన్నారు. వ్యవసాయ పండించిన ధాన్యం కొనుగోలు రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న మోదీ, చేయడంలో ప్రభుత్వం ఘోరంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్ కుమార్, జిల్లా కార్యదర్శి అయిటి చిరంజీవి, ఉపాధ్యక్షులు గజ్జి రవి, వేముల శంకర్, సహాయ కార్యదర్శి అంబటి కృష్ణమూర్తి, నాయకులు సత్తిరెడ్డి, బూరుగు సత్తయ్య, నరసయ్య, లింగయ్య, పద్మారావు, అయోధ్య, సైదులు, స్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఐసీటీఎస్ సమ్మర్ ప్రోగ్రాంకు ఎన్జీ కళాశాల విద్యార్థినుల ఎంపిక

రామగిరి, మే 02 : నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిగ్రీ ఫస్ట్ ఇయర్ విద్యార్థినులు కె.రాజేశ్వరి, డి.మానిశా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ థియరీటికల్ సైన్సెస్ (ఎఐూ) నందు సమ్మర్ స్కూల్ ఫర్ ఉమెన్ ఇన్ మ్యాథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ప్రోగ్రాంకు ఎంపికయ్యారు. వీరు జూన్ 8 నుంచి 19వ తేదీ వరకు బెంగళూరు నందు శిక్షణ కార్యక్రమంలో పాల్గొననున్నారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్, మ్యాథమెటిక్స్ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడీ వెంకట్ రెడ్డి, అధ్యాపక బృందం డాక్టర్ మధుకర్ రెడ్డి, కనకయ్య, మథిన్ హుస్సేన్, బాల కార్తీక్ అభినందనలు తెలిపారు.

తమిళనాడుకు కాబోయే ముఖ్యమంత్రి విజయ్ : టీవీకే సీనియర్ నేత ప్రకటన

తమిళనాడు, మే 2:: తమిళనాడు రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి టీవీకే అధ్యక్షుడు విజయేనని ఆ పార్టీ ఎగ్జిక్యూటివ్ చీఫ్ కోఆర్డినేటర్ కేపీ సెంగొట్టయ్యన్ చెప్పారు. ఈ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని తమ పార్టీ 234 స్థానాలకుగాను 180 నుంచి 200 నియోజకవర్గాల్లో గెలువబోతున్నదని ఆయన ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఏ పార్టీ కూడా మెజారిటీ సాధించదనే పరిస్థితి ఉండదని, తాము మెజారిటీ స్థానాలు గెలిచి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఎన్నికల ఫలితాల అనంతరం కూడా ఏ పార్టీతోనూ పొత్తులు ఉండవని ఆయన అన్నారు.

తమ నాయకుడు విజయ్ దూరదృష్టితో పాలన అందిస్తారని సెంగొట్టయ్యన్ చెప్పారు. 2026 ఎన్నికల విజయం తమకు చారిత్రాత్మకమైనదని అన్నారు. విజయ్ రాత్రనక, పగలనక కష్టపడ్డారని, ఎన్నో పరీక్షలను ఎదుర్కొన్నారని, మే 4న విడుదలయ్యే ఎన్నికల ఫలితాల్లో విజయ్ శ్రమకు ఫలితం దక్కబోతోందని వ్యాఖ్యానించారు. ఎన్నికల అనంతరం పొత్తు వార్తలను ఆయన కొట్టిపారేశారు. తమకు స్పష్టమైన మెజారిటీ వస్తుందని, ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోమని అన్నారు.కాగా ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్ సర్వేలు తెలిపాయి.

యోగా, ఆరోగ్య సంరక్షణ రంగంలో హైదరాబాద్ నగరం అంతర్జాతీయ కేంద్రంగా ఎదగాలి: శ్రీ కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, మే 2:అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026కు సంబంధించి 50 రోజుల కౌంట్‌డౌన్‌ను పురస్కరించుకుని ముత్యాల నగరంగా పేరొందిన హైదరాబాద్‌లో యోగా మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిధిలోని మొరార్జీ దేశాయ్ జాతీయ యోగా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు ప్రశాంతమైన ఆధ్యాత్మిక కేంద్రం కన్హా శాంతి వనం వేదికైంది. వేలాది మంది యోగా ప్రేమికుల భాగస్వామ్యంతో ఈ ప్రాంగణం యోగమయంగా మారింది.

ఈ కార్యక్రమంలో భాగంగా కన్హా శాంతి వనంలో సుమారు 6,000 మంది యోగా సాధకులు ఏకకాలంలో భుజంగాసనాన్ని ప్రదర్శించి సరికొత్త రికార్డును సృష్టించారు. ఇంత భారీ స్థాయిలో ఒకే చోట ఈ ఆసనాన్ని ప్రదర్శించినందుకు గాను ఈ కార్యక్రమం ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకుంది. సామూహిక భాగస్వామ్యం, అందరికీ ఆరోగ్యం అనే యోగా లక్ష్యాన్ని ఈ రికార్డు ప్రతిబింబించింది.

ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..“యోగా కేవలం భారతీయ ప్రాచీన వారసత్వ సంపద మాత్రమే కాదు... మానవాళికి లభించిన ఒక అమూల్యమైన వరం. నేడు ప్రపంచవ్యాప్తంగా నాయకులు, నిపుణులు, ప్రజలు యోగా సాధన చేస్తూ దాని ద్వారా ప్రయోజనం పొందుతున్నారు” అని అన్నారు.

దేశ నిర్మాణంలో యోగా పాత్రను వివరిస్తూ కిషన్ రెడ్డి ఇలా అన్నారు. “2047 నాటికి దేశం వికసిత్ భారత్‌గా అవతరించాలంటే మనం ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన, క్రమశిక్షణ కలిగిన సమాజాన్ని నిర్మించుకోవాలి. నేటి ఆధునిక కాలంలో ఎదురవుతున్న ఒత్తిడి, అస్తవ్యస్త జీవనశైలి, కాలుష్యం వంటి సవాళ్లకు యోగా ఒక ఆచరణాత్మకమైన, తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాన్ని అందిస్తుంది”. ఇప్పటికే ఆవిష్కరణలు, సాంకేతికతలో ప్రపంచ గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరం రానున్న రోజుల్లో యోగా, సమగ్ర ఆరోగ్య సంరక్షణలో కూడా అంతర్జాతీయ కేంద్రంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ (స్వతంత్ర బాధ్యత), ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ ప్రతాపరావు జాదవ్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ...“ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో యోగా నేడు శారీరక ఆరోగ్యం, మానసిక స్పష్టత, భావోద్వేగ సమతుల్యతను పెంపొందించే ప్రపంచ స్థాయి ఉద్యమంగా మారింది’’ అని కొనియాడారు. శ్రేయస్సు, ఆరోగ్య పర్యాటక రంగంలో భారత్ ఎదుగుతున్న తీరును ప్రస్తావిస్తూ... యోగా ద్వారా ప్రపంచ వ్యాప్త శ్రేయస్సు కేంద్రంగా భారత్ తన గుర్తింపును మరింత బలోపేతం చేసుకుందని ఆయన పేర్కొన్నారు.కొత్తగా ప్రారంభించిన ‘యోగా 365’ కార్యక్రమం గురించి వివరిస్తూ...“ఆయుష్ మంత్రిత్వ శాఖ, హబిల్ట్, మొరార్జీ దేశాయ్ జాతీయ యోగా సంస్థ సంయుక్తంగా చేపట్టిన యోగా 365 ప్రచారం ద్వారా పౌరులందరూ యోగాను తమ దైనందిన జీవితంలో అంతర్భాగం చేసుకునేలా ప్రోత్సహిస్తున్నాం” అని తెలిపారు. జూన్ 21 వరకు కొనసాగే ఈ 100 రోజుల ఉచిత యోగా శిక్షణ కార్యక్రమంలో లక్ష మందికి పైగా భాగస్వామ్యం కల్పించడం, వారికి ‘యోగ్ మిత్ర’ ధ్రువీకరణ పత్రాన్ని అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని ఆయన వెల్లడించారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026కు సంబంధించి 25 రోజుల కౌంట్‌డౌన్‌ను సూచించేలా తదుపరి యోగా మహోత్సవాన్ని మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి ప్రకటించారు. ఇది భారత సాంస్కృతిక వారసత్వం, అద్భుత కట్టడాలు, ఆరోగ్య సంప్రదాయాల సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. జపాన్‌లోని ఒసాకాలో జరిగిన ప్రపంచ ఎక్స్‌పో 20 25 సందర్భంగా ఆరు నెలల పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించిన హార్ట్‌ఫుల్‌నెస్ ఇనిస్టిట్యూషన్, యోగా సర్టిఫికేషన్ బోర్డుల ప్రయత్నాలను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

ఆయుష్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి మోనాలిసా దాష్ మాట్లాడుతూ హార్ట్‌ఫుల్‌నెస్ ఇనిస్టిట్యూట్ అందిస్తున్న సేవలను కొనియాడారు. “కన్హా శాంతి వనం, యోగా ద్వారా మనం సాధించాలనుకునే శాంతి, సమతుల్యతను ప్రతిబింబిస్తుంది. ఆరోగ్యం, ఐక్యత దిశగా దేశవ్యాప్త ఉద్యమానికి నాంది పలకడమే ఈ సమావేశం ఉద్దేశం” అని ఆమె తెలిపారు.

ఈ వేడుకలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ అధ్యక్షులు శ్రీ కమలేష్ డి పటేల్ (దాజీ), లోక్‌సభ ఎంపీ శ్రీమతి డీకే అరుణ, ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి పద్మశ్రీ వైద్య రాజేష్ కోటేచా సహా ఆయుష్ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర యంత్రాంగం, ప్రముఖ యోగా సంస్థలకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

యోగా మహోత్సవంలో భాగంగా నిర్వహించిన కామన్ యోగా ప్రోటోకాల్ సామూహిక ప్రదర్శన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఎండీఎన్ఐఐ డైరెక్టర్ ప్రొఫెసర్ (డాక్టర్) కాశీనాథ్ సమగండి, ఇతర శిక్షకుల నేతృత్వంలో ఈ ప్రదర్శన కొనసాగింది. అనంతరం దాజీ ఆధ్వర్యంలో హార్ట్‌ఫుల్‌నెస్ యోగా కార్యక్రమం జరిగింది. జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సన్నద్ధమయ్యే క్రమంలో ఈ కార్యక్రమం ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నాట్య యోగా ప్రదర్శనతో పాటు కొరియన్ బృందం సమర్పించిన యోగా ఫ్యూజన్ ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా అలరించాయి.

కజకిస్తాన్, లెసోతో, బల్గేరియా, క్యూబా, నమిబియా, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఆస్ట్రేలియా సహా 20కి పైగా దేశాల రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లు, అంతర్జాతీయ సంస్థల నుంచి ప్రముఖులు, ప్రతినిధులు ఈ 50 రోజుల కౌంట్‌డౌన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యోగా విస్తృతిని ప్రతిబింబిస్తుంది.

కన్హాశాంతి వనంలో జరిగిన యోగ మహోత్సవం, 2026 అంతర్జాతీయ యోగా దినోత్సవం దిశగా కీలక ముందడుగా నిలిచింది. యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, శ్రేయస్సు, సుస్థిర జీవనాన్ని ప్రోత్సహించాలనే భారత ప్రభుత్వ నిబద్ధతను ఇది మరోసారి చాటిచెప్పింది.

గ్యాస్ ధరల పెంపుతో సామాన్యుడి జేబుకు చిల్లు

- దావ వసంత సురేష్

జగిత్యాల, మే 2: వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరను ఏకంగా రూ. 993 పెంచడం పట్ల జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరంలోనే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను ఆరు సార్లు పెంచి చిరువ్యాపారులకు ఉపాధిని, ప్రజలకు ఆర్థిక భారాన్ని మోపడం దారుణమని అన్నారు.

చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు మూతపడి వాటిపై ఆధారపడిన కుటుంబాలు రోడ్డు పాలవుతున్నారని అన్నారు.

కార్మిక దినోత్సవం నాడు సిలిండర్ ధరలు పెంచి ప్రధాని నరేంద్ర మోదీ సామాన్యుల నడ్డి విరిచారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేటీఆర్ భేటీ..

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచన

హైదరాబాద్, మే 2:ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలోఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, రానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, కమిటీల నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు.అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యాచరణపై కూడా ఈ భేటీలో చర్చించారు. స్థానిక సంస్థల (పంచాయతీ, మున్సిపల్) ఎన్నికల్లో మంచి విజయాలు నమోదు చేసిన పార్టీ నేతలను కేటీఆర్ అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు.. ఎన్నారై టెకీ దుర్మరణం

అమరావతి, మే 2:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న జయరాం (27) అనే వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ముది నేపల్లి మండలం చినపాలపర్రు వద్ద జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఈ దుర్ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ముదినేపల్లి మండలం వనుదుర్రు గ్రామానికి చెందిన జయరాం.. బంధువుల వివాహ వేడుక కోసం ఇటీవలే స్వగ్రామానికి వచ్చాడు.

పెళ్లి వేడుకలు ముగియడంతో జయరాం తిరిగి అమెరికా వెళ్లేందుకు శనివారం తెల్లవారుజామున కారులో హైదరాబాద్ విమానాశ్రయానికి బయలుదేరాడు. కారు చినపాలపర్రు వద్దకు రాగానే డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకున్నట్లు తెలుస్తోంది. దాంతో అదుపుతప్పిన కారు రోడ్డు పక్కన ఆగి ఉన్న టిప్పర్ లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. జయరాం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కారు నడుపుతున్న డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పెళ్లికి వచ్చి తిరిగి వెళుతున్న యువకుడు ఇలా విగతజీవిగా మారడంతో వనుదుర్రు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

కార్మిక సమస్యల పరిష్కారానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధం



ఖమ్మం, మే 2:కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని కాంట్రాక్టు కార్మిక సంఘం జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి హెచ్చరించారు. శనివారం రిలే నిరాహారదీక్షలు 38వ రోజుకు చేరుకోవడం తో దీక్షల్లో గాడిద సుధాకర్, ఐనవోలు లక్ష్మణ రావు, బండ ప్రవీణ్, ఇమ్మడి నరేంద్రలు కూర్చోగా జేఏసీ కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఆనికి సర్వేశ్వరరావు, బోడేపూడి కిషోర్ పూల మాలలు వేసి మద్దతు పలికారు. 38 రోజులుగా నిరసన దీక్షలు చేపడుతున్నా ఐటీసీ యాజమాన్యం కార్మిక సమస్యలపై కన్నెత్తి చూడకపోవడం సిగ్గుచేటనా న్నారు.కార్మికుల కష్టంతో లాభాలు అర్జిస్తున్న ఐటీసీ యాజమాన్యానికి కార్మికుల సమస్యలు పట్టడం లేదని మండిపడ్డారు. 14వ వేతన ఒప్పందం జేఏసీ నాయకులతో కలిసి చేయాలని, 13వ వేతన ఒప్పందం పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సైతం సిద్ధంగా ఉన్నామని, నేడో, రేపో సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు, జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

గత 24 గంటల్లో భారత జెండా కలిగిన నౌకలకు సంబంధించి ఎటువంటి ఘటనలూ నమోదు కాలేదు

న్యూఢిల్లీ, మే 2:వశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితుల గురించి భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు పౌరులకు తాజా సమాచారం అందించే ప్రయత్నాలను కొనసాగిస్తోంది. జాతీయ మీడియా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ... ఓడరేవులు, నౌకాయానం, జల రవాణా మంత్రిత్వ శాఖల అధికారులు ఇంధన లభ్యత, నౌకా వాణిజ్య కార్యకలాపాలు, ఆ ప్రాంతంలోని భారత పౌరులకు అందుతున్న సహాయం, కీలక రంగాల్లో సుస్థిరతను కాపాడటానికి తీసుకుంటున్న చర్యలను గురించి తాజా సమాచారాన్ని అందించారు. రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ఎరువుల నిల్వల పరిస్థితి, లభ్యత గురించి మీడియాకు వివరించింది. వాణిజ్య మంత్రిత్వ శాఖ ఎగుమతులపై తాజా సమాచారాన్ని అందించింది.

డీఏ-ఎఫ్‌డబ్ల్యూ 2026 ఖరీఫ్ సీజన్ కోసం మొత్తం 390.54 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని అంచనా వేసింది. ఈ రోజు నాటికి అందుబాటులో ఉన్న నిల్వ సుమారు 193.38 లక్షల మెట్రిక్ టన్నులు (దాదాపు 50 శాతం)గా ఉంది. ఇది సాధారణ నిల్వ కంటే గణనీయంగా సుమారు 33 శాతం అధికం. ప్రభుత్వ మెరుగైన ప్రణాళిక, ముందస్తు నిల్వలు, సమర్థ రవాణా నిర్వహణను ఈ గణాంకాలు ప్రతిబింబిస్తున్నాయి.

రాష్ట్రాల్లో సరఫరా సమర్థంగా కొనసాగుతోంది. ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు... యూరియా లభ్యత అవసరాల కంటే గణనీయంగా ఎక్కువగా ఉంది. 22.91 లక్షల మెట్రిక్ టన్నుల అవసరానికి గానూ 73.81 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత... 7.44 లక్షల మెట్రిక్ టన్నుల అవసరానికి గానూ 23.47 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ లభ్యత... 2.18 లక్షల మెట్రిక్ టన్నుల అవసరానికి గానూ 8.54 లక్షల మెట్రిక్ టన్నుల ఎమ్ఓపీ లభ్యత... 9.40 లక్షల మెట్రిక్ టన్నుల అవసరానికి గాను 54.04 లక్షల మెట్రిక్ టన్నుల ఎన్‌పీకే లభ్యత... 4.16 లక్షల మెట్రిక్ టన్నుల అవసరానికి గానూ 26.20 లక్షల మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పీ లభ్యత నమోదైంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రారంభ పరిస్థితి అత్యంత బలంగా ఉందని ఇది స్పష్టంగా సూచిస్తోంది.

సంక్షోభ పరిస్థితి అనంతరం, సుమారు 78 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా అందుబాటులోకి వచ్చాయి.

ఈ నెలలో యూరియా ఉత్పత్తిలో దాదాపు 20.8?21 లక్షల మెట్రిక్ టన్నుల దేశీయ ఉత్పత్తి సాధ్యపడింది. గత ఏడాది ఏప్రిల్ నెలలో ఈ ఉత్పత్తి 21.89 లక్షల మెట్రిక్ టన్నులుగా నమోదైంది.

ప్రపంచ యూరియా టెండర్ ఫిబ్రవరి చివరి నుంచి ఇప్పటి వరకు, మొత్తం 38.07 లక్షల మెట్రిక్ టన్నుల (13.07 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్‌సీఎఫ్ + 25 లక్షల మెట్రిక్ టన్నుల ఐపీఎల్) యూరియాను భారత్ పొందింది.

డీఏపీ, టీఎస్‌పీ, అమ్మోనియం సల్ఫేట్ కోసం ప్రపంచ స్థాయి టెండర్ - భారతీయ ఎరువుల సంస్థలు శుక్రవారం, అంటే 24.04.2026న 12 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ, 4 లక్షల మెట్రిక్ టన్నుల టీఎస్‌పీ, 3 లక్షల మెట్రిక్ టన్నుల అమ్మోనియం సల్ఫేట్‌ల సేకరణ కోసం ఒక సమగ్ర ప్రపంచ స్థాయి టెండర్‌ను జారీ చేశాయి. పంటల సాగు ముమ్మరంగా సాగే కీలక సమయంలో ఈ ఎరువుల లభ్యత తగినంతగా ఉండేలా చూడటానికి ఇవి సహాయపడతాయి.

పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో... పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్‌పీజీ నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చూసేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రభుత్వం వివరించింది. పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ప్రస్తుత ఇంధన సరఫరా పరిస్థితిపై తాజా సమాచారాన్ని అందించింది.

వాణిజ్య ఎల్‌పీజీ సరఫరాలో ఆసుపత్రులకు, విద్యా సంస్థలకు ప్రాధాన్యమిస్తున్నారు. ఔషధ, ఉక్కు, ఆటోమొబైల్, విత్తన, వ్యవసాయ రంగాలకూ ప్రాధాన్యత కొనసాగిస్తున్నారు. 2026 మార్చి 2, 3 తేదీల్లో నమోదైన సగటు రోజువారీ సరఫరా ఆధారంగా వలస కార్మికులకు అందించే 5 కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్ల సరఫరాను రెట్టింపు చేశారు.

సరఫరా, డిమాండ్ రెండు వైపులా ప్రభుత్వం ఇప్పటికే అనేక హేతుబద్ధీకరణ చర్యలను అమలు చేసింది. వీటిలో రిఫైనరీ ఉత్పత్తి పెంపుదల... పట్టణ ప్రాంతాల్లో బుకింగ్ విరామాన్ని 21 రోజుల నుంచి 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల వరకూ పెంచడం... సరఫరా విషయంలో నిర్దిష్ట రంగాలకు ప్రాధాన్యమివ్వడం వంటి చర్యలు ఉన్నాయి.

ఎల్‌పీజీ డిమాండ్‌పై ఒత్తిడిని తగ్గించడానికి కిరోసిన్, బొగ్గు వంటి ప్రత్యామ్నాయ ఇంధనాల అందుబాటులో ఉంచుతున్నారు.

చిన్న, మధ్య తరహా వినియోగదారులకు పంపిణీ చేసే నివిత్తం రాష్ట్రాలకు అదనపు బొగ్గును కేటాయించాలని బొగ్గు మంత్రిత్వ శాఖ 'కోల్ ఇండియా', 'సింగరేణి కాలరీస్'లను ఆదేశించింది.

గృహ, వాణిజ్య వినియోగదారులు కొత్త పీఎన్‌జీ కనెక్షన్లను పొందుటను సులభతరం చేయాలని రాష్ట్రాలకు సూచించారు.

తుంగతుర్తిలో నీళ్ల సమస్య.. ఇబ్బంది పడుతున్న మహిళలు

నల్గొండ, మే 2: సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గత కొన్ని రోజులుగా నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ అధికారులకు, గ్రామ సర్పంచ్‌కి ఎన్నిసార్లు చెప్పినా కనీసం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. నీళ్ల కోసం ఓ మహిళ ట్యాప్ ఏస్ వాహనం తీసుకుని బోరు దగ్గర డ్రమ్ములలో నీళ్ల పట్టే ఘటన శనివారం కనిపించింది. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా నీళ్లు రావడం లేదని, రెండు రోజులకు ఒకసారి తాము ట్యాప్ ఏస్ వాహనం ద్వారా నీళ్లు తెచ్చుకుని వాడుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి మా బాధ అలకించి నీళ్లు వచ్చే ఉపాయం చేయాల్సిందిగా వేడుకుంటున్నట్లు తెలిపారు.

సిరికొండ కొనుగోలు కేంద్రంలో విజిలెన్స్ అధికారుల తనిఖీ

నిజామాబాద్, మే 2: సిరికొండ మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సివిల్ సప్లయ్ విజిలెన్స్ అధికారి శేఖర్ రెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం నిర్వహణపై రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం వద్ద సౌకర్యాలు ఏమి కల్పించడం లేదని రైతులు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలించడానికి లారీ డ్రైవర్ కు రూ.4 అదనంగా వసూలు చేస్తున్నారని రైతులు తెలిపారు.

హామాలి ఛార్జీలు అదనంగా తీసుకుంటున్నారని, లారీలు సకాలంలో రావడం లేదని అధికారుల దృష్టికి రైతులు తీసుకెళ్లారు.

సెంటర్ ఇంచార్జీ అందుబాటులో లేకపోవడంతో అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయన వెంట సివిల్ సప్లయ్ అధికారులు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

200 సీట్లలో గెలుస్తాం.. విజయ్ టీవీకే ధీమా

చెన్నై, మే 2: ఎగ్జిట్ పోల్ ఫలితాలతో ఉత్సాహంగా ఉన్న విజయ్ తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ధీమా వ్యక్తం చేసింది. 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చారిత్రకం కానున్నట్లు తెలిపింది.

టీవీకే ఎగ్జిక్యూటివ్ చీఫ్ కోఆర్డినేటర్ కేపీ సెంగోట్టియన్ శనివారంనాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తమిళనాడులో ఏ పార్టీ మెజారిటీ సాధించకపోవడం అనే పరిస్థితి ఉండదని, టీవీకే 180 నుంచి 200 సీట్లు గెలుస్తుందని చెప్పారు. ఎన్నికల అనంతరం అన్నాడీఎంకే, ఎన్డీయేతో పొత్తుకు అవకాశం లేదని స్పష్టం చేశారు. తమిళనాడు తదుపరి ముఖ్యమంత్రిగా విజయ్ 'విజనరీ పాలన' అందించనున్నట్లు చెప్పారు. విజయ్ అనేక అవాంతారాలను ఎదుర్కొని ముందుకు ప్రయాణం సాగించారని, ఇందుకు తగిన ఫలితం మే 4న వస్తుందని అన్నారు.

ఎగ్జిట్ పోల్స్ ఏం చెప్పాయంటే..

ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ డీఎంకే తిరిగి అధికారంలోకి రానుందని దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ జోస్యం చెప్పాయి. విజయ్ పార్టీ లాభపడుతుందని, అయితే భారీ విజయం సాధించే అవకాశం లేదని తేల్చిచెప్పాయి. రెండు ఎగ్జిట్ పోల్స్... యాక్సిస్ మై ఇండియా, టుడేస్ చాణక్య మాత్రం తమిళనాడులో కింగ్‌మేకర్‌గా టీవీకే నిలుస్తుందని జోస్యం చెప్పాయి. 98 నుంచి 120 నియోజకవర్గాల్లో టీవీకే గెలుస్తుందని యాక్సిస్ మై ఇండియా పేర్కొంది. 63 సీట్ల వరకూ టీవీకే గెలవచ్చని టుడేస్ చాణక్య తెలిపింది. అన్నాడీఎంకే సారథ్యంలోని ఎన్డీయే తమిళనాడులో అధికారంలోకి రాదని దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. రాష్ట్రంలోని 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏప్రిల్ 23న ఒకే విడతలో పోలింగ్ జరిగింది. 85 శాతం పోలింగ్ నమోదైంది. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

ప్రియుడు మోసం చేశాడని.. పోలీస్ స్టేషన్‌పై నుంచి దూకేసిన యువతి

నిజామాబాద్, మే 2:నిజామాబాద్ జిల్లా బాల్కొండలో ఓ యువతి ఏకంగా పోలీస్ స్టేషన్‌పై నుంచే దూకి ఆత్మహత్యకు యత్నించింది. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది.వివరాల్లోకి వెళ్తే.. బాల్కొండకు చెందిన సాయికుమార్‌తో ఓ యువతి కొన్నేళ్లుగా ప్రేమలో ఉంది. అయితే సాయికుమార్ గతంలోనే తనకు పెళ్లయ్యిందనే విషయాన్ని దాచిపెట్టి ఆమెకు దగ్గరయ్యాడు. ఇటీవల సాయికుమార్‌కు పెళ్లయ్యిందన్న సంగతి తెలియడంతో యువతి తీవ్ర మనస్తాపం చెందింది. అతనిపై బాల్కొండ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. అనంతరం అదే స్టేషన్ భవనంపై నుంచి కిందకు దూకేసింది. తీవ్రంగా గాయపడిన ఆమెను.. పోలీసులు వెంటనే నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

బూదరాజు రాధాకృష్ణ జీవితం.. తెలుగు భాషకు అంకితం

మే 3...బూదరాజు రాధాకృష్ణ జయంతి

తెలుగు భాషకు తన జీవనాన్ని అంకితంగా సమర్పించుకున్న వారు అరుదు. వారిలో బూదరాజు రాధాకృష్ణ ప్రముఖులు. వాక్ నిపుణత, వ్యాకరణ విలాసం, పదబంధాల పరిపుష్టతతో కూడిన ఆయన రచనలు పరిశుద్ధమైన భాషా సేవకు నిలువెత్తు నిదర్శనాలు. 'తెలుగు భాషా భక్తుడు' అనే పదం ఆయనకు అక్షరార్థంగా అంకితమవుతుంది. బూదరాజు రాధాకృష్ణ తెలుగు సాహితీ ప్రపంచంలో ఒక విశిష్టమైన వ్యక్తి. వారు కేవలం ఒక భాషా శాస్త్రవేత్తగానే కాకుండా, సీనియర్ పాత్రికేయులుగా, రచయితగా, అనువాదకుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందారు. తెలుగు భాషకు, పాత్రికేయ రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి

తెలుగు సాహితీ సముద్రంలో ఎన్నో మాణిక్యాలు వెలుగుతూనే ఉన్నాయి. అటువంటి అమూల్య వెలుగులు ప్రసాదించిన మణి మాణిక్యాలలో ఒకరు బూదరాజు రాధాకృష్ణ. భాషపై అపారమైన ప్రేమ, పరిశోధనా దృక్పథం, పాత్రికేయ శ్రద్ధ, రచనా నైపుణ్యం?ఈ నాలుగు మణిపూసలతో ఆయన నిర్మించిన జీవన మార్గం తెలుగు భాషాభిమానులకు మార్గదర్శిగా నిలిచింది.

బూదరాజు రాధాకృష్ణ 1932 మే 3న ప్రకాశం జిల్లా వేటపాలెం గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్య చీరాలలో, ఉన్నత విద్య విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సాగింది. భాషపై ఆసక్తితో "ఊతిబబినీతీతిఞజీశ్రీ ఉతీజీఎఎజీతీ నీట ఇజీతీశ్రీఎ ఎవశ్రీబీణబీ ఎనిబఞతీతిజూబితినీనిబ" అనే విషయంపై 1965లో డాక్టరేట్ పొందారు. ఇది ఆంధ్ర విశ్వవిద్యాలయం అందించిన భాషా అధ్యయనానికి చెందిన అపూర్వ కీర్తిగా గుర్తించబడింది.

చీరాల వి.ఆర్.ఎన్. కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా తన ఉపాధ్యాయ జీవితం ప్రారంభించిన రాధాకృష్ణ , తర్వాత తెలుగు అకాడమీలో డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. భాషా ప్రామాణికతకు తోడ్పడే అనేక పుస్తకాలను ఈ సమయంలో సమీకరించారు. 1988లో పదవీ విరమణ చేసిన తర్వాత కూడా ఆయన సేవా ధర్మం ముగిసి పోలేదు?కావలసిన చోటా, అవసరమైన సమయంలో రచన ద్వారా ఆయన శబ్దజీవితమై మిగిలారు.

పదవీ విరమణ అనంతరం ''ఈనాడు'' జర్నలిజం సంస్థ లో ప్రాచార్యులుగా పదేళ్ల పాటు సేవలందించారు. ఎంతోమంది యువ పాత్రికేయులకు భాషా శాస్త్రం, రచనా వ్యాకరణం బోధించి, వారిని సామాజిక పరిణతితో కూడిన రచయితలుగా తీర్చిదిద్దారు.

"పుణ్యభూమి" శీర్షికతో 'సి. ధర్మారావు' కలం పేరుతో వందలాది వ్యాసాలు రాసారు. భాషా విలువ, సంస్కృతి పరంపర, చరిత్ర సంక్రమణ, సమకాలీన సమీక్ష వంటి అనేక అంశాలు ఆయన వ్యాసాల్లో పదునైన పరిశీలనతో కూడుకున్నవి. ఈ వ్యాసాలు ప్రజలలో పాఠనాభిరుచి పెంచేలా, ఆలోచనలను పెంచేలా ఉండేవి.



తెలుగు భాషా శాస్త్ర పరిశోధనకు బూదరాజు కృషి విలువైనదిగా గుర్తించ బడింది. ''వాస్తు పదకోశం'', ''వ్యవహార కోశం'', ''తెలుగు దినపత్రికల భాష'' వంటి ప్రామాణిక రచనలు ఆయన మేధస్సుకు నిదర్శనాలు. నన్నయ పూర్వకాలపు శాసన భాషను అధ్యయనం చేసి, మాండలికాల వ్యాప్తిపై చేసిన విశ్లేషణ భాషా పరిశోధకులకు గొప్ప వనరుగా నిలిచింది. వ్యాకరణ నియమాలు, వినియోగ నిబంధనలు, భాషా అభివృద్ధిలో సమాజ పాత్ర వంటి అంశాలపై ఆయన వ్యాఖ్యానాలు అత్యంత విలువైనవిగా భావించ బడుతున్నాయి.

రాధాకృష్ణ రచయితగా తెలుగుని ప్రభావవంతమైన భావ ప్రకటనకు ఒక పటిష్ఠమైన రూపకర్త. పాత్రికేయులకు మార్గదర్శకంగా "రచన రీతులు'', ''తెలుగుబడి'' వంటి పుస్తకాలు రచించారు. మహాకవి శ్రీశ్రీ జీవితాన్ని ఆంగ్లంలో రచించి, స్వయంగా తెలుగులోకి అనువదించారు. "మరవరాని మాటలు" అనే గ్రంథంలో తెలుగు సాహిత్యంలోని అమూల్య సూక్తులను సంకలనం చేశారు.

అంతేకాక, నోమ్ చాంస్కీ, కార్ల్ మార్క్స్, గుల్జార్ వంటి రచయితల రచనలను తెలుగులో కి అనువదించి భావానువాదానికి అర్థవంతమైన ప్రమాణాలు నెలకొల్పారు.

జ్ఞానం, వినయం, మిత భాషణం, శ్రద్ధ అనే నాలుగు గుణాలతో ఆయన మానవీయత వెలిసింది. నుకల నారాయణ, కాళోజీ నారాయణరావు, న్యాపతి సుబ్బారావు వంటి ప్రముఖులతో ఉన్న సన్నిహిత సంబంధాలు ఆయన సమాజాభిముఖ దృక్పథానికి ప్రతీకలుగా నిలిచాయి.

విశేషమైన విషయ పరిపక్వత, పదాలను నాణ్యంగా ఉపయోగించే నైపుణ్యం ఆయన రచనలకు స్ఫూర్తినిచ్చాయి.

బూదరాజు రాధాకృష్ణ జీవితం తెలుగు భాషకు అంకితమై, పరిశోధనతో నిండి, శ్రద్ధతో నడిచిన ఆత్మసాక్షాత్కార యాత్ర. ఆయన రచనలు నేటికీ తెలుగు అధ్యాపకులకు, పాత్రికేయులకు, తర్జుమకారులకు మార్గదర్శిగా నిలుస్తున్నాయి.

తెలుగు భాషే తన ముక్తిపథం అని నమ్మి జీవితాంతం అదే వైపు నడిచిన బూదరాజు రాధాకృష్ణ , సాహిత్యాన్ని మానవీకరించిన సాహితీ వేత్త గానే నిలిచారు. ఆయన రచనలు భాషానురాగులకు ఆదర్శంగా, పాత్రికేయులకు పాఠశాలలా నిలిచాయి. తెలుగు భాషా పట్ల ఆయన కలిగిన భక్తి సజీవంగా శబ్దంలో, వాక్యంలో, వ్యాసంలో.. ఇప్పటికీ స్పందిస్తోంది.

-రామ కిష్టయ్య సంగన భట్ల,
9440595494

మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్

రాజన్న సిరిసిల్ల, మే 2:(నేటినిజం ప్రతినిధి): మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. శనివారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న మర్రిపల్లి ప్రాజెక్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ , నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా పెంచాలని అధికారులకు, సంబంధిత కాంట్రాక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసి రైతులకు త్వరితగతిన సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు ఆనాడు 1737 కోట్లతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు అంకురార్పణ చేశారని అన్నారు. ఆ ప్రాజెక్ట్ ద్వారా అందుతున్న నీటిని సమర్థవంతంగా

వినియోగించుకునేలా అనుసంధాన ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడం జరుగుతోందన్నారు.మర్రిపల్లి ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత కుడి, ఎడమ కాల్వల ద్వారా సుమారు 3,600 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మల్లారం, నాగయ్యపల్లి, పోచెట్టిపల్లి, కొనయపల్లి, కాశయ్యపల్లి, ఎదురు గట్ల, చెక్కపల్లి, అచ్చన్నపేట, వెంకటంపల్లి, బాలరాజపల్లి తదితర గ్రామాలకు ప్రత్యక్ష, పరోక్ష లాభాలు చేకూరుతాయని పేర్కొన్నారు.భూసేకరణకు సంబంధించిన రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం నిధులు సిద్ధంగా ఉన్నాయని, వాటిని త్వరగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్‌కు సూచించినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు విప్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఎకరానికి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. నంది మేడారం పంపుల ద్వారా నీటి సరఫరాను మరింత మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్, లచ్చపేట రిజర్వాయర్, ఎర్రచెరువు పటేల్ చెరువుల అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేసి రైతులకు నీరు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.మర్రిపల్లిలో రైతు వేదిక, గోదాముల నిర్మాణానికి భూమి కేటాయించి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.కాంట్రాక్టర్లు నాణ్యతతో కూడిన పనులు వేగంగా పూర్తి చేయాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజలు సహకరించాలని విప్ కోరారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, మే 2:(నేటినిజం ప్రతినిధి): అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కింద వేములవాడలో నియోజకవర్గ స్థాయి సభ శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వీడియో పాటను ప్రదర్శించారు. జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పనులపై ప్రత్యేకంగా రూపొందించిన వీడియోను ప్రదర్శించారు.

నేతన్నలకు భరోసా కింద రూ. 4,06,500, కళ్యాణ లక్ష్మి చెక్కులు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల బాధ్యులకు శానిటరీ నాప్కిన్స్ ఇన్సినేటర్స్, దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు.

మహిళా సంఘాల ఫుడ్ స్టాల్, వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ ఉత్పత్తులు, సన్న వరి సాగు, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి కేంద్రం, పోషణ మాసం, బాలల భద్రత.. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల స్టాళ్లను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు.

99 రోజుల ప్రణాళికలో గ్రామంలో గ్రామ సభలు, మండల స్థాయిలో సభలు పూర్తి చేసుకొని నియోజకవర్గ స్థాయిలో సభలు ఏర్పాటు చేశామని తెలిపారు. భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఆయా సభల్లో గ్రామంలోని సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని, వారందరికీ అభినందనలు తెలియజేశారు.

మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించామని, సుమారు 10 వేల కోట్ల రూపాయలు మహిళలకు ఆదా అయ్యాయని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నం బియ్యం పంపిణీ, ఆరోగ్య శ్రీ రూ.10 లక్షల పెంపు, రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు.మహిళా సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నామని పేర్కొన్నారు. విద్య , వైద్య సేవలకు రాష్ట్రంలో పెద్ద పీట వేస్తున్నదని, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం

చేస్తున్నామని వెల్లడించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు.

నూతనంగా రూ. 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు అయిందని, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ తరహాలో రానున్న రోజుల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో స్పోర్ట్స్, స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తున్నారని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని రూ.150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, ముఖ్యమంత్రి రాజన్న ఆలయ అభివృద్ధి పై చిత్తశుద్ధితో ఉన్నారని వెల్లడించారు.

వేములవాడ పట్టణ ప్రజల చిరకాల కోరిక రోడ్డు వెడల్పు చేస్తున్నామని తెలిపారు.కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, త్వరలోనే కుడి ఎడమ కాలువల నిర్మాణ పనులు చేయిస్తామని వివరించారు. మర్రిపల్లి ప్రాజెక్ట్ లో ఈ వర్ష కాలంలో నీరు అవుతామని వెల్లడించారు. మల్కపేట రిజర్వాయర్ మిగతా పనులు పూర్తి చేస్తామని, మిడ్ మానేరు ముంపు గ్రామాల వానుల సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రుద్రంగికి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు అయిందని తెలిపారు. జిల్లాలో రూ.1000 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని వెల్లడించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు

. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల నందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు.విద్యార్థులు తమకు ఆటలు ఆడాలని, కచ్చితంగా చదవాలని తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసం చేయాలని, ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు. డ్రాప్ ఔట్ కావద్దని స్పష్టం చేశారు.మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ నమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. చదివే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

పిల్లలకు తినడం, ఆడుకోవడం ఇతర అంశాల్లో రాణిస్తారని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని, ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తారని తెలిపారు.శారీరక, మానసిక ఇతర ఎదుగుదల లోపించిన పిల్లలను ఆర్ బీ ఎస్ కే వాహనాల ద్వారా వేములవాడలోని డీఈఐసీ హాస్పిటల్ తీసుకువెళ్తారని వివరించారు. గ్రామ, మండల నభలు నిర్వహించామని, భవిష్యత్తులో చేపట్టనున్న పనులపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. రైతులు సన్న రకం వడ్లు, ఆయిల్ పామ్ సాగు చేయాలని, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సహకరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.రైతు భరోసా 67, 810 మంది రైతులకు 162 కోట్ల 74 లక్షలు, రైతు బుణ మాఫీ 18,488 మందికి 369 కోట్ల 76 లక్షలు, ఇందిరమ్మ ఇండ్లు 2907 ఇండ్లు మంజూరు చేయగా, వివిధ దశల్లో ఉన్న ఇండ్లకు రూ. 146 కోట్ల 51 లక్షలు, మహాలక్ష్మి ఉచిత బస్సు కింద 2 కోట్ల జీరో టికెట్లపై రూ. 80 కోట్లు ఆదా చేసుకున్నారు.

మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ 58,314 సిలిండర్లు రూ. 500 లకే పంపిణీ చేయగా, రూ. 2 కోట్ల 91 లక్షలు ఆదా అయ్యాయి. 56,091 మందికి గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్ సరఫరా అవుతుంది. 2 వేల మంది రైతులు సన్న వడ్లు సాగు చేయగా, 500 బోనస్ కింద రూ. 6 కోట్ల 64 లక్షలు అందించారు. వివిధ రకాల పెన్షన్లు 41, 561 మంది పొందుతున్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కింద రూ. 45 కోట్ల 80 లక్షలు అందించారు. నూతన రేషన్ కార్డులు 15, 388 మందికి మంజూరు చేశారు. 69,713 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశామని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలుకుల తిరుపతి, కచ్చకాయల ఎల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్డీఓ రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

అస్కార్ అవార్డ్స్‌లో కొత్త నిబంధనలు.. ఏఐపై కఠిన నిర్ణయం , క్రియేటర్స్‌కు ఊరట

న్యూ ఢిల్లీ, మే 2:ప్రపంచ సినీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మక అవార్డుగా నిలిచిన అకాడమీ అవార్డ్స్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. కాలానుగుణంగా మారుతున్న సాంకేతిక శక్తుల ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని అకాడమీ సంస్థ కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావంపై తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. సినిమా నిర్మాణంలో ఏఐ వినియోగం ఇటీవల విపరీతంగా పెరిగింది. ఇది ఒకవైపు పనిని సులభతరం చేసినప్పటికీ, అసలైన సృజనాత్మకతను తగ్గించే ప్రమాదం ఉందని సినీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఏఐతో రూపొందించిన విజువల్స్‌ను సులభంగా గుర్తించగలుగుతున్న నేపథ్యంలో, నిజమైన కంటెంట్ విలువ తగ్గిపోతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఈ నేపథ్యంలో అకాడమీ సంస్థ ఏఐ వినియోగంపై కఠిన నిర్ణయం తీసుకుంది. పూర్తిగా ఏఐ ఆధారంగా రూపొందించిన కంటెంట్‌ను అవార్డుల పోటీలో అనుమతించకుండా నియంత్రణలు విధించాలని నిర్ణయించింది. ఈ చర్యతో అసలు సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇవ్వాలని అకాడమీ సంకేతాలు ఇచ్చింది. ఇక నామినేషన్ల విషయంలో కూడా కొన్ని కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఒకే దేశం నుంచి ఒకేసారి ఎన్నో సినిమాలు పోటీలో పాల్గొనే అవకాశం కల్పించారు. అలాగే ఒకే నటుడు ఒకేసారి పలుసినిమాల ద్వారా ఒకే విభాగంలో నామినేట్ అయ్యే అవకాశం కూడా ఇవ్వడం విశేషం.

ఈ మార్పులు క్రియేటర్స్‌కు మరింత అవకాశాలు కల్పిస్తాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా కొత్త ప్రతిభకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం పెరుగుతుందని అంటున్నారు. అయితే ఏఐపై విధించిన నియంత్రణలు చాలా మంది నిజమైన కంటెంట్ సృష్టికర్తలకు ఊరటనిచ్చాయి. ఇటీవల కొన్ని ప్రాంప్ట్‌లతోనే భారీ స్థాయి సినిమాలను రూపొందించడం పెరిగిపోవడంతో, అసలైన సృజనాత్మకతకు ముప్పు ఏర్పడింది. దీనిపై అకాడమీ తీసుకున్న నిర్ణయం సరైన దిశలో అడుగుగా భావిస్తున్నారు. ఈ కొత్త నిబంధనలు 2027లో జరగనున్న 99వ అకాడమీ అవార్డ్స్ నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో భవిష్యత్తులో సినీ రంగంలో సృజనాత్మకత, నాణ్యతకు మరింత ప్రాధాన్యం లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ప్రపంచకప్ స్టాడ్‌లో అనుష్క శర్మ.. హ్యాట్రిక్ పేసర్‌కు పిలుపు..!

న్యూ ఢిల్లీ, మే 2: వన్డే ప్రపంచకప్ ఛాంపియన్‌గా అవతరించిన భారత మహిళల జట్టు మరో ఐసీసీ ట్రోఫీ లక్ష్యంగా కదులుతోంది. ఇంగ్లండ్ వేదికగా జూన్ 12 నుంచి మొదలయ్యే పొట్టి ప్రపంచకప్ కోసం సెలెక్టర్లు స్క్వాడ్‌ను ప్రకటించారు. టీమిండియాకు తొలి ప్రపంచకప్ అందించిన హర్మన్‌ప్రీత్ కౌర్ (ఊ జీ తీ ఎ జీ ని జూ తీ వ వ బి ఐజీబీతీ) సారథ్యంలో 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు. డబ్ల్యూపీఎల్‌లో అద్భుతంగా రాణించిన అనుష్క శర్మ(ంనిబీబష్ణనిజీ రాష్ట్రజీతీఎజీ), హ్యాట్రిక్ పేసర్ నందిని శర్మ.. గాయంతో ఆస్ట్రేలియా పర్యటనకు దూరమైన యస్తికా భాటియాలకు స్క్వాడ్‌లో చోటు దక్కింది.

టీ20 ప్రపంచకప్ లక్ష్యంగా పెట్టుకున్న భారత జట్టు ఆతిథ్య ఇంగ్లండ్‌తో రెండు ఫార్మాట్ల సిరీస్ ఆడనుంది.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com